తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | ఆదివారం-06- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 40 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# కలిసికట్టుగా ముందుకు సాగుదాం

- బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాలి
- పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది
- బాలికల సంరక్షణ కోసం తెలంగాణ 'భరోసా' ప్రాజెక్టును తీసుకొచ్చింది
- పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు (శనివారం) ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో..

# మావోయిస్టుల కొత్త ట్విస్ట్!



- మంత్రి సీతక్కకు బెదిరింపు లేఖపై తీవ్ర దుమారం
- వారం క్రితం వైరల్ అయిన మావోయిస్టుల పేరిట లేఖ
- తాజాగా తెరపైకి వచ్చిన మరో సంచలన లేఖ
- ఆ లేఖ తాము రాయలేదని స్పష్టం చేసిన మావోయిస్టు పార్టీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్ర మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ కొన్ని రోజుల క్రితం విడుదలైన మావోయిస్టుల లేఖ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన విషయం విదితమే. అయితే, ఈ వ్యవహారంలో తాజాగా కీలక మలుపు చోటుచేసుకుంది. ఆ లేఖను తాము విడుదల చేయలేదని మావోయిస్టు పార్టీయే స్వయంగా ప్రకటించింది. వారం క్రితం మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టుల పేరుతో ఒక లేఖ వెలుగులోకి వచ్చింది.

మిగతా 2లో..




# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదు
- ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ముందుకు..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- నష్టాల నుంచి లాభాల్లోకి ఆర్టీసీ: మంత్రి పొన్నం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఆర్టీసీలో 151 మండల మహిళా సంఘాల గ్రూప్‌లకు (అద్దె బస్సుల యజమానులకు) రూ.1.05 కోట్ల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అందజేశారు. అనంతరం మహిళా రచయితలు, కవులు రాసిన మహాలక్ష్మి (మహిళా సాధికారతలో ప్రగతి చక్రాలు) పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని.. ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని వెల్లడిరచారు.

మిగతా 2లో..



# రైతు సమస్యలపై చర్చకు సిద్ధం

- సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై సవాల్
- అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సమస్యలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు తాము వస్తామని, చర్చకు సిద్ధపడేందుకు సీఎంకు 72 గంటల సమయం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి బేసిన్‌ల గురించి గానీ, ప్రాజెక్టుల గురించి గానీ కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢల్లీకి తరలిపోతున్నాయని, నియామకాలు ఆయన వ్యక్తులకే దక్కుతున్నాయని ఆరోపించారు.

మిగతా 2లో..

# తెలంగాణ బీజేపీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన రామచందర్‌రావు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

పార్టీ కోసం నేను చేసిన కృషికి దక్కిన గౌరవం ఇది. నాకు ఇచ్చింది పదవి కాదు కార్యకర్తకు దక్కిన గౌరవం. లక్షలాది మంది కార్యకర్తలకు దక్కిన గౌరవం ఇది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ఈరోజు (శనివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నలభై ఐదు లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగం ఉందన్నారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు.

ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిలబెట్టుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను మోసం చేశాయని మండిపడ్డారు.

మిగతా 2లో..



# తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

- ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరించిన ప్రభుత్వం
- రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు
- వారంలో పని వేళలు 48 గంటలకు మించరాదని ఉత్తర్వులు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య కేంద్రాలలో పనిచేసే ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిచ్చింది. అయితే, వారంలో పని వేళలు 48 గంటలకు మించరాదని స్పష్టం చేసింది.

మిగతా 2లో..

# హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన కేసీఆర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నందీనగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. రొటీన్ హెల్త్ చెకప్‌లో భాగంగా గురువారం సాయంత్రం (ఈ నెల 3న) కేసీఆర్ యశోదా హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. బ్లడ్ షుగర్, సోడియం లెవెల్స్ మానిటర్ చేయడం కోసం ఒకటి, రెండు రోజులు హాస్పిటల్‌లో చేరాల్సిందిగా డాక్టర్లు సూచించారు.

2లో..

# అప్పటిదాకా వానలే..

## వెల్లడిరచిన వాతావరణశాఖ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో ఈ నెల 9వ వరకు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిరచింది. తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ,




మిగతా 2లో..

# తెరుచుకున్న తుంగభద్ర గేట్లు.. దిగువకు నీరు విడుదల

గద్వాల (తెలంగాణ ముచ్చట్లు) :

కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు క్రమంగా వరద పెరుగుతోంది. కృష్ణా, తుంగభద్ర నదుల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో వరద పెరుగుతోంది. శుక్రవారం కర్ణాటక లోని తుంగభద్ర గేట్లు తెరుచుకున్నాయి. ప్రాజెక్టుకు 75,612 క్యూసెక్కుల ప్రవాహాలు చేరగా 58 గేట్లకు గాను 21 గేట్లను ఎత్తి 62,612 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టు సామర్థ్యం 105.79 టీఎంసీలకు.. ప్రస్తుతం 75.84 టీఎంసీలున్నాయి. దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 1,09,777 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ఏపీ, తెలంగాణ విద్యుదుత్పత్తి కోసం 56,998 క్యూసెక్కులను వినియోగిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలకు ప్రస్తుతం 169.86 టీఎంసీలున్నాయి. తుంగభద్ర గేట్లు తెరవడంతో శ్రీశైలానికి వరద మరింత పెరిగే అవకాశముంది. ఇక ఆల్మట్టికి వరద స్థిరంగా కొనసాగుతోంది. 94,767 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. లక్ష క్యూసెక్కులను దిగువకు విడుస్తున్నారు. జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల ప్రవాహాలు వస్తుండగా 14గేట్ల ద్వారా 95,566, విద్యుదుత్పత్తి ద్వారా 29,494 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# మావోయిస్టుల కొత్త ట్విస్ట్!

(మొదటి పేజీ తరువాయి)

ఇది మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ప్రచారమైంది. ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమైంది. అయితే, ఈ లేఖపై మొదటి నుంచి కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో మావోయిస్టు పార్టీయే దీనిపై స్పష్టత ఇచ్చింది. సీతక్కను ఉద్దేశించి తాము ఎలాంటి లేఖ రాయలేదని తేల్చిచెబుతూ మావోయిస్టు పార్టీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీయే స్వయంగా ఖండిరచడంతో ఆ మొదటి లేఖను ఎవరు సృష్టించారు? వారి ఉద్దేశం ఏంటి? అనే దానిపై చర్చ జరుగుతోంది.

# కలిసికట్టుగా ముందుకు సాగుదాం

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీస్, ఇతర నిర్వహకులను సీఎం అభినందించారు. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ 'భరోసా' ప్రాజెక్టును తీసుకొచ్చిందని.. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయని వెల్లడిరచారు. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన



మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కేంద్రాల లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఫోక్సో చట్టం, జువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పని చేస్తున్నాయని... అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాఘతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతీ దశలోనూ రక్షణ ఉండాలని సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలని.. రక్షణ కల్పించాలని తెలిపారు. 'న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలి' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.





# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు ఉన్న ప్రతీ దగ్గర వ్యాపారం కోసం మహిళా సమాఖ్యలకు ఇస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గ్రౌండ్ లెవెల్లో తెలిసేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజలదన్నారు. కుటుంబ పెద్దలు ఆర్థికంగా ఎదిగేలా చేస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా అభివృద్ధిలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**నష్టాల నుంచి లాభాల్లోకి ఆర్టీసీ: మంత్రి పొన్నం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ మరోసారి బతికిందన్నారు. త్వరలోనే దాదాపు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసిన రికార్డు నమోదు కాబోతుందని తెలిపారు. 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం నమోదు కాబోతుందని.. ఈ డబ్బులను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహాలక్ష్మి పథకం విజయవంతం కావడం కోసం డ్రైవర్లు, కండక్టర్‌లు చాలా కష్టపడుతున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. ఆర్టీసీలో కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని.. కొత్త నియామకాలు చేస్తున్నామని చెప్పారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ ఉచిత బస్సును వాడుకుంటున్నారన్నారు. ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వెళ్తోందని మంత్రి ప్రభాకర్ వెల్లడిరచారు.

# రైతు సమస్యలపై చర్చకు సిద్ధం

సమైక్య రాష్ట్రంలో నీళ్ల వాటాలో అన్యాయం జరగడం వల్లే తెలంగాణ ఉద్యమం పుట్టిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం రైతు బంధును నాట్లు వేసే సమయంలో ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వచ్చే ముందు రైతు భరోసా ఇస్తోందని విమర్శించారు. ఇప్పటివరకు రైతులకు ఎకరానికి 19 వేల రూపాయలు ఎగ్గొట్టి అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చంద్రబాబుకు కోవర్ట్ అని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ సమర్థించారు. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టుగా చెప్పారని, ఆయనను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. తాము కల్పించిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటూ సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటోందని మండిపడ్డారు. సీఎం తన సభల్లో బూతులు మాట్లాడుతూ రంకెలు వేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. చర్చకు కేసీఆర్ అవసరం లేదని, తామే చాలని అన్నారు. మందబలంతో కాకుండా 1015 మందితోనే ప్రెస్‌క్లబ్‌కు వస్తామని, మీడియా ముందే అన్ని విషయాలు తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు.






# తెలంగాణ బీజేపీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన రామచందర్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన నిస్సహాయతను ఒప్పుకున్నారన్నారు. రైతాంగాన్ని మోసం చేస్తే వాళ్ల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత రేవంత్ రెడ్డికి కనబడటం లేదని.. దీని మీద బీజేపీ చర్చకు సిద్ధమని.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ మీద ఆరోపణలు చేసే ముందు వారు పునరాలోచన చేసుకోవాలని హితవుపలికారు. ఖర్గే, రేవంత్ , కాంగ్రెస్ పెద్దలు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే ఏఐసీసీ అంటే ఆల్ ఇండియా చీటింగ్ కమిటీ అంటూ కామెంట్స్ చేశారు. నెక్స్ట్ ప్రభుత్వం బీజేపీదే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి ప్రజలు 90 సీట్లు ఇవ్వబోతున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు రెండేనని ఎద్దేవా చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విరుచుకుపడ్డారు.



## తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

పరిమితి దాటితే మాత్రం ఓటీ వేతనం చెల్లించాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. రోజులో ఆరు గంటల పనివేళల్లో కనీసం అరగంట విరామం ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. విరామంతో కలిపి రోజుకు 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలను సవరించినట్లు ప్రభుత్వం వెల్లడిరచింది.



# హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన కేసీఆర్


(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యపరంగా కేసీఆర్‌కు పెద్దగా ఇబ్బందులేమీ లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల అనంతరం శనివారం ఉదయం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన నీటి వాటాపై నేను త్వరలోనే స్పందిస్త.. ప్రజల ముందు వాస్తవాలను పెడుత' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. స్వల్ప అస్వస్థతతో సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో చేరిన కేసీఆర్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. శుక్రవారం తనను కలిసేందుకు వచ్చిన పార్టీ ముఖ్యనేతలతో మాట్లాడారు. ఉదయం, సాయంత్రం పార్టీ నేతలతో ముచ్చటించారు. దవాఖానలో ఉన్నా తనను కలవడానికి వచ్చిన నేతలతో రాష్ట్ర ప్రజలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపైనే ఆయన చర్చించడం గమనార్హం. ముఖ్యంగా రైతుల గురించి ఎక్కువ సమయం నేతలతో మాట్లాడారు.

# అప్పటిదాకా వానలే..

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. అలాగే, నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వానలు కొనసాగుతాయని చెప్పింది. మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు భూపాలపల్లిలో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. అలాగే, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్,



పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
ఆదివారం-06- జూలై 2025







# మెరుగైన వైద్య సేవలను అందించాలి

◆ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:

పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా పరకాల లోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సి.హెచ్.సి)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి కేసుల గుర్తింపు, ఓపీ సేవలు, చికిత్సకు అందుబాటులో ఉన్న మందులు, ఎక్స్ రే పనితీరును గురించి సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, వైద్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపి వివరాలు నమోదు చేసిన రికార్డుతో పాటు ఫార్మసీ ని తనిఖీ చేశారు. అదేవిధంగా గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఇతర విభాగాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల గురించి వైద్యులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.

అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానమిచ్చారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ ఎలా చేస్తున్నారని పరిశీలించినట్లు తెలిపారు. ఓపి పేషంట్ల నమోదు, ఆరోగ్య కేంద్రం నిర్వహణ,మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు చెప్పారు. ఆరోగ్య కేంద్రంలో చిన్నచిన్న లోపాలను సవరించుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. వారం రోజుల్లో మరోసారి ఆరోగ్య కేంద్రం సందర్శనకు రానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పరకాలలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ, డిఈ రాజశేఖర్, ఏఈ నాగరాజు, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు వస్తే కేసులు పెట్టండి

- దళారులను హాస్టల్లోకి రానివ్వద్దు
- విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించండి..
- హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.
- ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:



ప్రభుత్వ హాస్టల్స్ లలో విద్యార్థి సంఘాల పేరుతో చందాలకు గాని వసూళ్లకు గాని పాల్పడితే కేసులు నమోదు చేయండి అని అధికారులను సూచించారు. సంఘాల వారికి మామూలు ఇవ్వడం వల్ల హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైందని ఘాటుగా విమర్శించారు. హాస్టల్లో హెడ్మాస్టరు, వార్డెన్లు తప్పు చేయొద్దని, మధ్య దళారులకు భయపడి వారికి మామూలు ఇవ్వకూడదని సూచించారు. శనివారము హనుమకొండ నగరంలోని జులైవాడలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జులైవాడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని , 400 మంది ఇప్పటికి పైగా ఉండే విద్యార్థుల కొరకు కనిస సౌకర్యాలు కరువయ్యాయని వాపోయారు. పాఠశాల అంటే మంచి విద్యాబోధన, ప్రభుత్వ మెను ప్రకారము ఆహారం అందేలా చూడాలని, విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడే వారిని గుర్తించి వారిపై ఫిర్యాదులు చేయాలని అధికారులను సూచించారు. విద్యార్థులకు కేటాయించే నిధులలో విద్యార్థి సంఘాలు వసూళ్లకు పాల్పడే బ్యాచులు ఉన్నన్ని రోజులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉండదని పేర్కొన్నారు. అలాగని వార్డెన్ హెడ్మాస్టర్లు ప్రిన్సిపాల్ లు తప్పు చేస్తే విడిచి పెట్టే ప్రసక్తే లేదని అధికారులను హెచ్చరించారు. ప్రతి ఆదివారం నాడు పండగ వాతావరణంను తలపించలా కల్చరల్ ప్రోగ్రాములు ఏర్పాటుతో హాస్టల్ వాతావరణ ఉండాలని, ప్రతిరోజు గుడ్డుతోపాటు, చికెన్, మటన్ పండ్లు అందించాలని, విద్యార్థినులకు హాస్టల్కు వచ్చిన తర్వాత ఇల్లు గుర్తు రాకుండా ఉపాధ్యాయులు, వార్డెన్లు తల్లిదండ్రుల మాదిరిగా వారిని చూసుకోవాలని , వారి సొమ్మును దోచుకోవాలని చూస్తే ఎస్టీ కమిషన్ ఊరుకోదని హెచ్చరించారు. జులైవాడ హాస్టల్ ఎన్నో సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు బోధన అందించారని కానీ వారిని ఉన్నత స్థానంలో నిలపడంలో ఉపాధ్యాయుల బృందం విఫలమైందని అన్నారు. త్వరలోనే హాస్టల్ కు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు ఏమైతే ఉన్నాయో .. తనకు పంపించాలని అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే దిశలో.. ఎస్టి కమిషన్ చొరవ తీసుకుంటుందన్నారు. హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్లు, రెండు నెలల లోపు ఏర్పాటు చేస్తామన్నారు.

**విద్యార్థులతో ముఖాముఖి**

విద్యార్థినులతో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు ముఖాముఖి నిర్వహించారు. ఒక్కో విద్యార్థిని హాస్టల్లో ఉన్న సమస్యలపై మాట్లాడాలని కోరగా..హాస్టల్లో క్రీడస్థలం లేదని, వాటర్ ప్లాంట్ లేదని, క్లాసులు చెప్పేందుకు ప్రొజెక్టర్లు లేవని.. విద్యార్థులు కోరగా అన్ని ఏర్పాట్లు తానే దగ్గర ఉండే చేపిస్తానని.. అలాగే క్రీడల కోసం .. హాస్టల్ లో క్రీడా మైదానం ఏర్పాటు చేద్దామన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీలు ఉన్నత స్థాయిలో ఉండేలా మొదటినుండి ఇంగ్లీష్ ,హిందీ బాగా నేర్చుకోవాలని... తెలుగు మాట్లాడితే తెలంగాణలోనే ఉంటారని, హిందీ మాట్లాడితే ఇండియా అంతా తిరుగుతారని, ఇంగ్లీష్ మాట్లాడితే ఇతర దేశాల్లో సైతం వెళ్తుంటారని ఆయన పేర్కొన్నారు. చదువును ఇష్టపడి చదవాలని కష్టంతో చదివితే ఉన్నతశ్రేణిలో రాలేమని , విద్యార్థులు పోటీ తత్వంతో చదువులో పోటీ పడాలని , 10/10 మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని , ఎన్సిసి ,స్కౌట్స్, క్రీడలలో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి గిరిజన విద్యార్థులు ఎన్నిక కావలసిన అవసరం ఉందన్నారు. జులై వడ ఆశ్రమ పాఠశాల నుండి క్రీడలలో తక్కువ శాతం విద్యార్థులు ఉంటున్నారని, కబడ్డీ , ఖో ఖో, ఆర్చరీ, విద్యలలో ప్రావీణ్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట రెడ్డి, ఆర్డీవో రమేష్ రాథోడ్, ఐటిడిఏ ఏపీఓ వసంత్ జాదవ్, హనుమకొండ డిటిడిఓ ప్రేమ కళ, వరంగల్ డిటిడిఓ సౌజన్య, హెడ్మాస్టర్ రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, బిఆర్ ఎస్ నాయకులు మునావత్ నరసింహ నాయక్, మాజీ స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్, మాజీ ఎంపిటిసి సోము, కేయూ విద్యార్థి సంఘం నాయకులు గుగులోతు రాజు నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణి కుమార్, జి బి ఎస్ ఎస్ కోశాధికారి, కార్యదర్శిగుగులోత్ తిరుపతి, గుగులోతు వినేష్ విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మసాగర్‌లో ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు

ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్తూపం వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించారు.

గంటే సాంబరాజు నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దొడ్డి కొమరయ్య తెలంగాణ చరిత్రలో అమరమైన పేరు అని, జల్‌జంగిల్ జమిన్ అనే నినాదంతో ఆదివాసీలలో చైతన్యం నింపి, అప్పటి భూస్వామ్య, రజాకార్ శక్తులపై నిర్భయంగా పోరాడిన విప్లవకారుడని పేర్కొన్నారు. అవినీతిని, దోపిడీని ఎదిరించిన ఆదర్శనీయ యోధుడైన దొడ్డి కొమరయ్యను గొల్ల కురుమలు ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఆయన కలల తెలంగాణను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గంటే సమ్మయ్య, సదయ్య, లింగన్న, రాజు, శ్రీను, శ్రీకాంత్, సుమన్, బెల్లం ప్రేమ్, అనిల్ కుమార్, కొన్నె సాంబరాజు, కట్ల వెంకటేష్, నన్నే బోయిన లక్ష్మణ్, నరేష్, తూముల రంజిత్, అఖిల్, మానుక సదయ్య, రొండి రాజశేఖర్, గంటే కిరణ్, ఆవుల మధు, కుమారు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి కి మూడేళ్లుగా బాసర ట్రిపుల్ ఐటీ లో స్థానం!

* తాజాగా అర్షియాకు స్థానం.

సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:

స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు గత 3 సంవత్సరాలుగా చదువుల తల్లి సరస్వతి దేవి నెలకొన్న బాసర ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించడం ద్వారా హ్యాట్రిక్ చేశారు. తాజాగా.. శుక్రవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో విశ్వశాంతి విద్యార్థిని ఎండి. అర్షియా (ఎస్ఎస్సి 569 మార్కులు ) బాసర ట్రిపుల్ ఐటీ లో స్థానం సాధించింది. గతవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో సైతం హర్షియకు స్థానం లభించడం విశేషం.

ఈ సందర్భంగా శనివారం అర్షియాను విశ్వశాంతి ఉపాధ్యాయులు అభినందించారు. బాసర ట్రిపుల్ ఐటీ లో గత సంవత్సరం బిందు హాసిని (10/10 జీపీఏ) అంతకు ముందు సంవత్సరం సాదియా( 10/10 జీపీఏ) సీట్లు సాధించారు. బాసర ట్రిపుల్ ఐటీ లో సత్తుపల్లి మండలం నుండి విశ్వశాంతి విద్యార్థులు గత మూడేళ్లుగా సీట్లు సాధిస్తున్నామని స్కూల్ యాజమాన్యం తెలిపారు.



# ఎలుగుబంటి కలకలం

– అటవీశాఖ చొరవతో పట్టివేసిన అధికారులు

జఫర్ ఘడ్,తెలంగాణ ముచ్చట్లు:



జనగామ జిల్లా జఫర్ ఘడ్ మండలంలోని తిగారం గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ తండాలో మంగళవారం ఉదయం ఎలుగుబంటి కలకలం సృష్టించింది. పంట పొలాల్లో పనిచేస్తున్న రైతులు ఒక ఎలుగుబంటిని తిరుగుతుండటాన్ని గమనించి వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ స్పందించింది. స్థానిక అటవీ శాఖ అధికారి మురళీధర్, డివైఅర్ఓ నరసింహ, ఎఫ్ఎస్ఓ జరిన్, ఎఫ్బిఓ అంజయ్య, వాచర్లు రవి, మోహన్, సంతోష్ తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని జాగ్రత్త చర్యలు చేపట్టారు. చివరకు ఎలుగుబంటిని బంధించి జూలాజికల్ పార్క్‌కు సురక్షితంగా తరలించారు.

ఈ క్రమంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు సమర్థవంతంగా స్పందించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వన్యప్రాణులను చూసిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు.




# మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక - మాజీ ఎంపీ నామ

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు. విశ్వాసం, న్యాయం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. మానవజాతిలో త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. మంచితనం, ధర్మబద్ధత, సేవా మార్గాన్ని గుర్తు చేసుకునే సందర్భమే మొహర్రం అని అభిప్రాయపడ్డారు. ఇమామ్ హుస్సేన్ లాంటి మహోన్నత వ్యక్తుల త్యాగాల నుంచి నేటి తరాలు నేర్చుకోవలసినవి ఎంతో ఉన్నాయని నామ పేర్కొన్నారు. ఈ రోజు త్యాగాన్ని మాత్రమే కాక, ఆ త్యాగం వెనుక ఉన్న విలువలను గుర్తు చేసుకుంటేనే నిజమైన అర్థం దక్కుతుందని అభిప్రాయపడ్డారు.

తొలి ఏకాదశి శుభాకాంక్షలు మాజీ ఎంపీ నామ తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం నాడు మీడియాకు ప్రకటన విడుదల చేసారు. ఇది తెలుగు సంప్రదాయాల్లో ముఖ్యమైన ఆధ్యాత్మిక పర్వదినమని, పవిత్రతకు ప్రతీకగా పరిగణించబడే ఈ రోజున ఉపవాస దీక్ష, ధ్యానాలు చేయడం ద్వారా మనస్సుకు ప్రశాంతతను కలుగుతుందన్నారు. ఈ రోజు "పేలాల పండుగ"గా కూడా ప్రసిద్ధి చెందిందని, మన ఆచారాలను పాటిస్తూ సత్యము, శాంతి, సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిలో ధర్మబద్ధమైన ఆలోచనలు, సత్సంకల్పాలు కలిగించాలని, ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజంలో సేవా భావనను పెంపొందించుకోవాలన్నారు. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి, సంస్కృతి, సంప్రదాయాల పట్ల యువతలో అవగాహన పెంపొందించాలన్నారు. భగవంతుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని, ఆనందం లభించాలని ఆకాంక్షించారు.




# మున్నేరు పాత వంతెన పై నుండి ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి

–ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై నుండి ద్విచక్ర వాహనాలకు మాత్రమే రాకపోకలకు అనుమతిస్తున్నామని ట్రాఫిక్ ఇనస్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. వంతెన కింద చాప్టా రోడ్డు పై జరుగుతున్న మరమ్మతుల అనంతరం తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి వరకు ఇతర వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## కెసిఆర్ ను కలిసిన ఉమ్మడి పాలమూరు జిల్లా నేతలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆయన నివాసంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , ఏం.ఎల్.సి నవీన్ రెడ్డి, మాజీ ఎం.ఎల్.ఏలు రావుల.చంద్రశేఖర్ రెడ్డి, జైపాల్ యాదవ్,గువ్వల.బాలరాజు హైదరాబాదులోని నందినగర్ కెసిఆర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కె.సి.ఆర్ ఆరోగ్య, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కొద్దిసేపు భేటీ అయిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బృందంతో కె.సి.ఆర్ పార్టీ నిర్మాణం, రాష్ట వ్యాప్తంగా ప్రజల సమస్యలు,జిల్లాలో పార్టీ బలోపేతం గురించి చర్చించి పలు సూచనలు చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధకులు తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాకు మార్గదర్శకులు కె.సి.ఆర్ అని వారి నాయకత్వం మాకు ప్రజలకు శ్రీరామరక్ష అని కొనియాడారు.

## ఐజి తఫ్సీర్ ఇక్బాల్‌కు జర్నలిస్ట్ జానిపాషా శుభాకాంక్షలు..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ మల్టీ జోన్ 2 ఐజీ గా నియమితులైన తఫ్సీర్ ఇక్బాల్ కు శనివారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలోని ఛాంబర్ లో టి డబ్ల్యూ జె ఎఫ్ నేత జానీపాషా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ రాష్ట్ర దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బడే సాహెబ్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ఎన్నికైనారు. ఖమ్మం లో దూదేకుల సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుత ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఉన్న షేక్ బడే సాహెబ్ ను కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.





దూదేకుల సంఘం బలోపేతంలో దివంగత మహానేత ఫకీర్ సాహెబ్ సేవలు గాలిబ్ సాహెబ్ సేవలు మరువలేనివని వారి ఆశయ సాధనకు అనుగుణంగా బడే సాహెబ్ పని చేయాలని సభాధ్యక్షులుగా వ్యవహరించిన షేక్ సలీం కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూదేకుల సంఘ ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా (గోపాలపురం) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ (క్రికొండాయిగూడెం) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉద్దండు సయ్యద్ జిల్లా నాయకులు అన్వర్ పాషా షేక్ సుల్తాన్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో దూదేకుల కులస్తులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హైదరాబాద్ మరియు ఖమ్మం లో దూదేకుల సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ


**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సమస్యల పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లేని పార్టీ మరియు టియుసిఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ సామేలు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నాయని,వైద్యం ,విద్య ,గూడు నిరుద్యోగం, పని భద్రత కల్పించే విషయంలో ప్రభుత్వాలు మెతక వైఖరిని అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. ఈ విధానాల వల్ల ప్రజలకు సౌకర్యాలు అందటం లేదు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, గ్యాస్ సబ్సిడీ ,ఫ్రీ కరెంటు, మంచినీటి సౌకర్యం, రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణం గ్రామాల పారిశుద్ధ్యం అమలు చేసే విషయంలో జాప్యం చేస్తున్నాయి. ప్రభుత్వాలు అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజలను ఆదుకోవాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, బాలస్వామి, రాములు, వెంకటన్న, బాలస్వామి, మధు, అంజి, భగవంతు, తదితరులు పాల్గొన్నారు.




# సుంకాలపై ట్రంప్ సంతకం

- 12 దేశాల దిగుమతులపై సుంకాల విధింపునకు ట్రంప్ ఆమోదం
- సోమవారం వెల్లడికానున్న దేశాల జాబితా
- కొన్ని దేశాలపై 70 శాతం వరకు సుంకాలు విధించే అవకాశం
- అమెరికాతో ఫలించని భారత అధికారుల చర్చలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. సుమారు 12 దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై కొత్తగా సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన లేఖలపై ఆయన సంతకాలు చేశారు. దీంతో ఆ జాబితాలో భారత్ ఉందా లేదా అనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడిరచారు. ''నేను కొన్ని లేఖలపై సంతకాలు చేశాను. అవి సోమవారం వెల్లడవుతాయి. బహుశా 12 దేశాలకు వేర్వేరు మొత్తాల్లో డబ్బు, వేర్వేరు సుంకాలు ఉంటాయి'' అని తెలిపారు. ఆయా దేశాల పేర్లను మాత్రం ఆయన సోమవారమే వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఈ కొత్త సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రావచ్చని, కొన్ని దేశాలపై ఇది 70 శాతం వరకు కూడా ఉండే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. మరోవైపు అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు వెళ్లిన భారత ఉన్నతస్థాయి అధికారుల బృందం చర్చలు ముగించుకుని వెనక్కి వచ్చింది. అమెరికా కోరుతున్న వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల మార్కెట్ ప్రవేశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. భారత ప్రతినిధి బృందానికి ముఖ్య సంధానకర్త రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహించారు. జులై 9లోగా సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు ఇరు దేశాల మధ్య రాజకీయ స్థాయిలో చివరి నిమిషంలో ఒప్పందం కుదరవచ్చని ఇంకా ఆశలు మిగిలే ఉన్నాయి. అయితే, ఏ గడువుకూ లోబడి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోమని భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ ఇప్పటికే స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యత అని ఆయన తేల్చిచెప్పారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో విస్తృత మార్కెట్ కల్పించాలన్నది ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ అంశం దేశంలోని చిన్న రైతుల జీవనోపాధితో ముడిపడి ఉండటంతో భారత్ దీనిని సున్నితమైన విషయంగా పరిగణిస్తోంది. అదే సమయంలో భారత్ నుంచి ఎగుమతయ్యే టెక్స్‌టైల్స్, లెదర్, పాదరక్షలు వంటి వాటిపై సుంకాల రాయితీలు కోరుతోంది.

## వివాదాస్పద నిర్మాణంగా ఆదేశించలేం




**న్యూఢిల్లీ** : యూపీలోని మధురలో గల షాహి ఈద్గా మసీదును వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌నను అలహాబాద్ కోర్టు తిరస్కరించింది. షాహి ఈద్గా మసీదును వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలని కోరుతూ న్యాయవాది ప్రతాప్‌సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ మిశ్రా ధర్మాసనం విచారణం జరిపింది. సదరు పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌పై మసీదు తరపు వాదనలు వినిపించిన న్యాయవాది.. పిటిషనర్ లేవనెత్తిన అంశాలను తప్పుబట్టారు. పిటిషనర్.. బ్యాక్‌డోర్ ద్వారా కొత్త కేసును ప్రవేశపెట్టాలనీ చూస్తున్నారనీ, షాహి మసీదు ఈద్గా ఒక మసీదు అనే అంగీకరించిన వాస్తవాన్ని తిరస్కరించటానికి ప్రయత్నిస్తున్నారని వాదించారు. వాదనలన్నీ విన్న అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరించింది. పిటిషనర్ అభ్యర్థించినట్టుగా షాహి మసీదు ఈద్గాను తీర్పులు, ఉత్తర్వులలో వివాదాస్పద నిర్మాణంగా సూచించాలని ఎలాంటి ఆదేశాలూ జారీ చేయటం మంచిది, ఉపయోగకరం కాదని జస్టిస్ మిశ్రా వివరించారు. ఈ కేసుకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు ప్రస్తుతం 18 వ్యాజ్యాలను విచారిస్తున్నది. ఇవి.. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి ఆలయ ప్రాంగణంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కృష్ణుడి ఆలయాన్ని కూల్చివేసి దానిపై మసీదును నిర్మించాడని పిటిషనర్లు తమ దావాలలో ఆరోపించారు. కాగా, మసీదును తనిఖీ చేయటానికి కోర్టు కమిషనర్‌ను నియమించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను 2023, డిసెంబర్‌లో హైకోర్టు అనుమతించగా.. గతేడాది జనవరిలో సుప్రీంకోర్టు ఈ నిర్ణయాన్ని నిలిపివేసిన విషయం విదితమే.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు

- యూఎస్-భారత్ ట్రేడ్ డీల్‌పై రాహుల్ గాంధీ విమర్శ
- డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారు



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత్‌అమెరికా ట్రేడ్ డీల్ విషయంలో ప్రధాని మోదీ.. అధ్యక్షుడు ట్రంప్ ముందు లొంగిపోతారని వ్యాఖ్యానించారు. 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరు. నా మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోండి' అని రాహుల్ వ్యాఖ్యానించారు. భారత ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం గతంలోనే ప్రకటించింది. అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు. అంతలోపే వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరు దేశాలూ భావిస్తున్నాయి. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది.

మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలూ తీవ్రంగా చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చలు చివరి దశకు వచ్చినట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. వాణిజ్య ఒప్పందంలో ఇరు దేశాలూ వ్యవసాయం, ఆటోమొబైల్స్, ఇండస్ట్రియల్ గూడ్స్, లేబర్ ఇంటెన్సివ్ ప్రొడక్ట్‌లపైనే ఎక్కువగా దృష్టి పెట్టాయి. దేశంలో అధిక ఉపాధి కల్పించే తమ ఎగుమతులపై సుంకాలను గణనీయంగా తగ్గించాలని భారత్ ప్రతిపాదిస్తోంది. ముఖ్యంగా వస్త్రాలు, పాదరక్షలు, తోలు ఉత్పత్తుల ఎగుమతులపై అర్థవంతమైన రాయితీల కోసం భారత్ ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. వ్యవసాయం, డెయిరీ రంగాల్లోనూ తమ ఉత్పత్తులకు పూర్తిస్థాయి మార్కెట్ ప్రవేశం కల్పించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. కానీ, దేశంలోని గ్రామీణ జీవనోపాధి, ఆహార భద్రత దృష్ట్యా ఈ రెండు కీలక రంగాలను ఒప్పందం పరిధి నుంచి దూరంగా ఉంచాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 9వ తేదీలోగా.. ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఓ కొలిక్కి రానుంది. అయితే, రెండు దేశాలకూ ప్రయోజనకరంగా ఉంటేనే వాణిజ్య ఒప్పందాన్ని భారత్ అంగీకరిస్తుందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వెల్లడిరచిన విషయం తెలిసిందే.

# తామర గింజల అద్భుత ప్రయోజనాలు..!



పూల్ మఖానాను ఎక్కువగా తామర విత్తనాలని కూడా పిలుస్తూ ఉంటారు. చాలా మందికి వీటి యొక్క ఆరోగ్య ప్రయోజనాలు తెలియవు ఇవి ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ఆరోగ్య ప్రయోజనాలు అంతకుమించి ఉంటాయి..డయాబెటిస్, జీర్ణ వ్యవస్థలు, ఒత్తిడి వంటి ఆరోగ్య సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు..పూల్ మఖానాను తీసుకోవడం వల్ల లభించే అటువంటి ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు ఒకసారి మనం తెలుసుకుందాం..పూల్ మఖానాను షుగర్ పేషెంట్లు తినడం వల్ల చాలా ఉపయోగం ఉంది. ఇందులో ఎక్కువగా గ్లైసి మిక్ ఇండెక్స్ కూడా కలిగే ఉంటుంది. దీని వల్ల షుగర్ పేషంట్ల రక్తంలోని సుగర్స్ లెవ్వాల్ ను కూడా పెరగకుండా అడ్డుపడతాయి. అంతేకాకుండా ఇది ఎక్కువగా జీర్ణం అవ్వడం కూడా జరుగుతుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇది చాలా ఉపయోగపడుతుంది.పూల్ మఖానాను అధిక శాతం ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను కూడా మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది.. అలాగే మలబద్ధకం అజీర్ణం అసిడిటీ వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. శరీరంలో ఉండే వాపు నొప్పిని కూడా తగ్గించేలా చేస్తాయి. గుండె జబ్బులు ఇతరత్న దీర్ఘకాలిక వ్యాధులను కూడా తగ్గించడానికి ఉపయోగపడుతుంది. పూల్ మఖానాను ఇన్సులిన్ నిరోధకను కూడా తగ్గిస్తుంది. అలాగే సంతాన ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును సైతం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఈ తామర గింజలలో క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల ఎక్కువగా కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది దీనివల్ల బరువు కూడా తగ్గు అవకాశం ఎక్కువగా ఉంటుంది. పూల్ మఖానాను ప్రోటీన్, ఫైబర్ ,ఐరన్ ,మెగ్నీషియం వంటివి పుష్కలంగా లభిస్తాయి.. వీటిని కనీసం 20 నిమిషాలు నానబెట్టి.. ఫ్రై కాని కూర కాని చేసుకొని తినవచ్చు. అయితే ఇందులోకి నిమ్మరసం కొత్తిమీర కలుపు తినడం వల్ల మరింత లాభాలు ఉంటాయి.పూల్ మఖానాను మార్కెట్లో ఎక్కడైనా సరే ఇవి దొరుకుతాయి



# మైదా పిండి ఆరోగ్యానికి హానికరమా?

గోధుమలను పాలిష్ చేసి మరలో వేస్తే మైదా పిండి తయారవుతుంది. గోధుమలపై ఉండే పొరను తీసేస్తారు. దీంతో లోపల మృదువైన పిండి అనేది ఉంటుంది. అదే మైదా పిండి.ఈ పిండిలో అసలు ఎలాంటి పోషకాలు ఉండవు.చాలా మైదా పిండి హానికరం అని తెలీకుండా దీనిని ఎక్కువగా వాడుతూ ఉంటారు.ఎందుకంటే గోధుమ పిండి కన్నా మైదా పిండి చాలా తక్కువ ధరకే లభిస్తుంది. అందుకనే హోటల్స్‌లో ఇంకా ఇంట్లో పూరీల తయారీలో దీన్నే ఎక్కువగా వాడుతారు. అలాగే దీంతో బొండాలను కూడా వేస్తారు. ఇంకా దీంతో పాటు గారెలు, ఇడ్లీల తయారీలోనూ కొందరు మైదాను వాడుతారు. ఇలా మైదా వాడకం ఎక్కువైపోయింది. కానీ దీంతో చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్న విషయాన్ని మాత్రం చాలా మంది ఆలోచించడం లేదు. నిజానికి ఈ మైదా పిండి అనేది ఒక వ్యర్థ పదార్థం. ఇందులో అసలు కెమికల్స్ తప్ప ఏమీ ఉండవు. అందువల్ల దీన్ని తింటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలగకపోగా అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే చాన్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. మైదా పిండి తయారీలో వాడే బ్రోమేట్ వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకనే బ్రోమేట్‌ను నిషేధించారు. ఇక చాలా కీటకాలు కూడా మైదాను తిన్న వెంటనే చనిపోతాయి. దానికి కారణం అందులో ఉండే కెమికల్సే. దీన్ని బట్టి మైదా ఎంత ప్రమాదకరమైనదో మీకు ఇట్టే అర్థమవుతుంది. ఇక మైదా పిండితో నీళ్లు కలిపి పోస్టర్లు అంటించేందుకు తప్ప అది ఎందుకూ పనికిరాదు. దీంతో చాలా మంది రవ్వ దోశలు, పరోటా, రుమాలీ రోటీ, కేకులు, కాజా, జిలేబీ, హల్వా వంటి అనేక స్వీట్లు చేస్తారు. కనుక ఇకపై మైదా పిండి వాడకండి. మైదా పిండిని తింటే ఎలాంటి పోషకాలు లభించవు. పైగా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇక మైదా పిండిని తెల్లగా చేసేందుకు దానికి అజోడికార్బోనోమైడ్, క్లోరీన్ గ్యాస్, బెంజోల్ పెరాక్సైడ్ వంటి రసాయనాలను కలుపుతారు. చివర్లో పొటాషియం బ్రోమేట్‌ను కలుపుతారు. దీంతో మైదా పిండి చాలా తెల్లగా, మెత్తగా, మృదువుగా తయారవుతుంది.






# స్ట్రాబెర్రిలతో అధిక బరువుకు చెక్..

స్ట్రాబెర్రిల గురించి అందరికీ తెలుసు.. తియ్యగా, పుల్లగా ఉండటం వల్ల పిల్లలు కూడా వీటిని ఇష్టంగా తింటారు.. స్ట్రాబెర్రీ పండ్లలో పోషకాలు అనేకం ఉన్నాయి.వీటిని పిల్లలు, పెద్దలు ఇష్టంగా తింటారు. దీని వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయి.స్ట్రాబెర్రీలో ఉండే రుచి, పోషక విలువల కారణంగా ఈ పండ్లను అనేక రకాలుగా వాడుతారు.. అందుకే మార్కెట్ లో వీటికి డిమాండ్ కూడా ఎక్కువగానే ఉంటుంది..వీటిని రోజు తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పొటాషియం, విటమిన్ కే మరియు మెగ్నీషియం కలిసి ఉండటం వలన ఎముకల పటిష్టతకు స్ట్రాబెర్రీస్ బాగా ఉపయోగపడతాయి. అలాగే వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది బరువు తగ్గడానికి ఉపయోగ పడుతుంది.. అధిక బరువుతో భాధ పడేవారు వీటిని ఎక్కువగా తీసుకోవచ్చు.. వీటిలో క్యాలరీలు కూడా తక్కువే.. అజీర్ణం, గ్యాస్, మలబద్ధకం, అసిడిటీ తదితర సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. శరీరంలోని వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి.బరువును నియంత్రించే హార్మోన్ల పని తీరును మెరుగు పరుస్తుంది.. స్ట్రాబెర్రీలలో ఆంథోసయనిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి అడిపోనెక్టిన్ అనబడే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తాయి.. ఇది శరీరంలోని మెటబాలిజం ను నియంత్రిస్తుంది.. దానివల్ల సులువుగా బరువును తగ్గవచ్చు..

# రాత్రిళ్ళు చిటికెలో నిద్ర పట్టే టిప్స్?



తగినంత నిద్ర రాకపోతే అనేక తీవ్రమైన వ్యాధుల బారిన పడవచ్చు, కాబట్టి ప్రతి రోజూ తగినంత మంచి నిద్ర పొందడం చాలా ముఖ్యం.మీకు రాత్రిపూట సరిగ్గా నిద్ర పోకపోతే నువ్వుల నూనె లేదా కొబ్బరినూనెతో అరికాళ్లకు మసాజ్ చేయండి. ఇది నిద్రలేమి సమస్య నుండి మీకు ఉపశమనం కలిగించడమే కాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది .ఇంకా మీ మానసిక స్థితిని పెంచుతుంది.పడుకునే ముందు మంచం మీద బలాసనం చేయవచ్చు, ఇది మనస్సును రిలాక్స్ చేస్తుంది. ఇది కాకుండా, మంచం మీద శ్వాస తీసుకోండి. ఈ యోగాసనంలో, చేతులు మరియు కాళ్ళు పూర్తిగా వదులుగా ఉంచబడతాయి మరియు శరీరం పూర్తిగా రిలాక్స్డ భంగిమలో ఉంటుంది. నిద్రవేళకు ముందు కొంతసేపు ధ్యానం చేయడం కూడా ప్రయోజనకరం. ఆహారం తిన్న తర్వాత కొంత సమయం వరకు మీరు వజ్రాసనం చేయవచ్చు, ఎందుకంటే కొన్నిసార్లు ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల నిద్రకు అంతరాయం కలుగుతుంది. ప్రతిరోజూ ఉదయం సూర్య నమస్కారం చేయడం అలవాటు చేసుకోండి. ఇది మిమ్మల్ని పూర్తిగా ఫిట్‌గా ఇంకా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది శరీరంలో కార్టిసాల్ ఇంకా మెలటోనిన్ ఉత్పత్తిని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, ఇది నిద్రలేమి సమస్య నుండి బయటపడటానికి సహాయపడుతుంది.అలాగే మంచి నిద్ర కోసం మీరు ఉదయం అశ్వగంధ టీని త్రాగవచ్చు, రాత్రి చామంతి టీ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ హెర్బల్ టీ మెలటోనిన్ (నిద్రకు అవసరమైన హార్మోన్)ను పెంచుతుంది అలాగే ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్‌ను తగ్గిస్తుంది. ఇది మీకు ప్రశాంతంగా నిద్రపోవడానికి సహాయపడుతుంది.రాత్రి ఫోన్‌ని ఉపయోగించడం అలవాటు చేసుకుంటే, అది మీ నిద్ర తీరుకు భంగం కలిగిస్తుంది. కొన్నిసార్లు మీరు మీ ఫోన్‌ని పక్కన పెట్టిన తర్వాత కూడా నిద్రపోలేరు, ఎందుకంటే స్క్రీన్ నుండి వెలువడే కాంతి మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది, ఇది నిద్రలేమికి కారణమవుతుంది. రాత్రి నిద్రించడానికి 1 లేదా 2 గంటల ముందు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌ని దూరంగా ఉంచండి. స్క్రీన్ టైమింగ్ ఖచ్చితంగా తక్కువగా ఉండేలా ప్రయత్నించండి.

# భోజనం చేశాక ఈ డ్రిరక్ తాగితే చాలు..



ఈరోజుల్లో ఆరోగ్యం పై జనాలకు శ్రద్ద పెరుగుతుంది.. ఆరోగ్యంగా ఉండాలని ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని ప్రయత్నాలు చేసేవారు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నారు.. బరువు తగ్గడం అనేది అంత సులువైనది కాదు.. చాలా కష్టపడాలని చెబుతున్నారు.. అయితే ఈ జ్యూస్‌ను తాగడం వల్ల సులువుగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు.. మరి ఆలస్యం ఎందుకు ఆ జ్యూస్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. అధిక బరువును ఆరోగ్యకరమైన రీతిలోనే తగ్గించుకోవాలి. అప్పుడే ఎటువంటి సమస్యలు లేకుండా బరువు తగ్గవచ్చు.. బరువును తగ్గించడంలో నల్ల ద్రాక్షాలు బాగా ఉపయోగ పడతాయని చెబుతున్నారు. యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. శరీరానికి కీలకమైన విటమిన్లు, మినరల్స్ తో పాటుగా రోగ నిరోధక శక్తిని సైతం ఇస్తాయి. బరువు తగ్గేందుకు కూడా ద్రాక్ష దోహదం చేస్తుంది.. భోజనం చేసిన తర్వాత ఈ జ్యూస్ ను తాగితే ఖచ్చితంగా బరువు తగ్గుతారట.. ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. ముందుగా ద్రాక్షాలను కడిగి శుభ్రం చేసి పక్కన పెట్టుకోవాలి.. ద్రాక్ష గుజ్జు, ఒక స్పూన్ తేనె, ఒక కప్పు నీటిని పోసి మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. అంతే మ్యాజిక్ డ్రిరక్ రెడీ. భోజనం చేసిన 20 నిమిషాల తర్వాత తాగాలి.. రక్తంలో కొలెస్ట్రాల్ ను త్వరగా తగ్గిస్తుంది.. బరువు తగ్గటమే కాకుండా సీజనల్ గా వచ్చే అన్ని రకాల సమస్యలను తగ్గిస్తుంది. కాబట్టి ఈ చలికాలంలో వచ్చే అన్ని రకాల సమస్యలను తగ్గించుకోవటానికి నల్ల ద్రాక్ష జ్యూస్ చాలా అద్భుతంగా పనిచేస్తుంది.. జుట్టు రాలే సమస్యలు త్వరగా తగ్గిపోతాయి..



# అనారోగ్య సమస్యలకు తిండే కారణం..

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఎవరూ ఆరోగ్యంపై పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. కొందరు వర్క్ బిజీలో పడి, మరికొందరు అతి బద్ధకం మూలంగా సరైన ఫుడ్ కూడా తీసుకోవడం లేదు. మెజార్టీ పీపుల్ ఎక్కువగా జంక్ ఫుడ్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా తప్పక లాగించేస్తున్నారు. ఈ క్రమంలోనే అనేక అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. భారతీయుల అనారోగ్యాలకు ప్రధాన కారణం తీసుకునే నాణ్యతలేని ఆహారమే కారణమని నిపుణులు ఇప్పటికే అనేక సందర్భాల్లో చెప్పారు.. చెబుతున్నారు కూడా. తాజాగా భారతీయుల కోసం కొత్త ఆహార నియమావళిని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ఐఎన్) ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రజల ఆహారం, జీవనశైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించింది. శారీరక శ్రమ వల్ల గుండెజబ్బులు, బీపీ ముప్ప భారీగా తగ్గడంతో పాటు షుగర్ కూడా కంట్రోల్ ఉండటమే కాకుండా 80 శాతం వరకు తగ్గుతుందని తెలిపింది. అకాల మరణాల ముప్పనూ తగ్గిస్తుందని పేర్కొంది. వంటల్లో నూనెల వినియోగాన్ని తగ్గించాలని, నూనెగింజలు, నట్స్, సీఫుడ్ ద్వారా శరీరానికి అవసరమైన ఫ్యాటీ యాసిడ్స్‌ను పొందాలని సూచించింది. నాణ్యతలేని ఫుడ్ తీసుకోవడం వల్ల విపరీతంగా పొట్ట పెరగటం, ఆయాసం రావడం, కంటిచూపు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని హెచ్చరించింది. ముఖ్యంగా చక్కెర కలిపిన డ్రిరక్స్‌కు దూరంగా ఉండాలని తెలిపింది. ఫుడ్ లిమిటెడ్‌గా తీసుకోవాలని.. ధాన్యాలు, మిల్లెట్స్, మాంసం, కూరగాయలు, పండ్లు, పాలు, నట్స్ ఎక్కువగా ఉపయోగించాలని పేర్కొంది. శరీరానికి ఇచ్చే మొత్తం క్యాలరీల్లో చక్కెర ద్వారా అందేవి 5 శాతానికి మించొద్దని, కొవ్వు ద్వారా 30 శాతానికి మించొద్దని హెచ్చరించింది. శరీరం బలంగా తయారు కావడానికి ప్రొటీన్ పొడర్లు ఎక్కువగా తీసుకోవద్దని.. అది చాలా ప్రమాదమని పేర్కొంది. వీటి వల్ల కిడ్నీలకూ ముప్ప ఉంటుందని తెలిపింది. మన వ్యాధుల భారంలో 56 తిండే మూలం అన్నారు.



# ఈ జ్యూస్‌లను క్రమం తప్పకుండా తాగితే..

ప్రస్తుతం అనేక మందిని ఇబ్బందిపెడుతున్న ఆరోగ్య సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. థైరాయిడ్ హార్మోన్ అసమతుల్యత వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్య. దీంతో రోగనిరోధక శక్తి తగ్గిపొతుంది. మందులతో పాటు థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు కొన్ని హోం రెమిడీస్ పాటిస్తే అద్భుత ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంట్లోనే తయారు చేసుకునే ఇలాంటి పానీయాలు థైరాయిడ్ బాధితులకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయి. అలాంటి ఆరోగ్యకర డ్రిరక్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.. క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్: థైరాయిడ్ బాధితులకు క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ తీసుకోవడం మంచిది. మజ్జిగలో ఫైటోన్యూట్రియెంట్స్, లైకోపీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అలాగే ఈ డ్రిరక్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. థైరాయిడ్ చికిత్స కోసం తాజా క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ క్రమం తప్పకుండా చేసుకుని తాగటం చాలా మంచిది. మజ్జిగ..: రోజువారీ ఆహారంలో మజ్జిగను తప్పని సరిగా చేర్చుకోవటం కూడా థైరాయిడ్ బాధితులకు మంచి ఫలితాలు ఇస్తుంది. . మజ్జిగ గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. హైపోథైరాయిడిజంలోw మంటను తగ్గిస్తుంది. ఎందుకంటే మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్..: ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను వేసి బాగా కలుపుకుని తాగాలి. ఆల్కలీన్ స్వభావం కలిగిన ఈ పానీయం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అలాగే మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది థైరాయిడ్ హార్మోన్ స్రావాన్ని కూడా నియంత్రిస్తుంది. బాదం పాలు..: బాదం పాలు శరీరంలో మంటను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. పాలు లేదా పాల ఉత్పత్తులకు అలెర్జీ ఉన్నవారు బాదం పాలు తాగవచ్చు. స్మూతీస్ కాకుండా, మీరు టీ, కాఫీ, బాదం పాలను తాగితే మంచిది. పసుపు పాలు..: పాలు, పసుపు కలిపి తాగటం థైరాయిడ్ బాధితులకు మంచి ఉపశమనం అంటున్నారు నిపుణులు. వేడి పాలలో చిటికెడు పసుపు కలుపుకుని తాగాలి. ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అంతేకాకుండా, పసుపులో ఉండే కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఈ డ్రిరక్ పోషక విలువలను పెంచుతుంది. థైరాయిడ్ సమస్యలకు పసుపు పాలు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది. అశ్వగంధ, శతావరి..: అశ్వగంధ, శతావరి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీ రోజువారీ ఆహారంలో ఈ రెండు మూలికలతో చేసిన టీని చేర్చుకోవటం మంచిది. కావాలంటే మీరు గ్రీన్ టీ కూడా తాగవచ్చు. మీరు ఖాళీ కడుపుతో హెర్బల్ టీ తాగితే మీరు ప్రయోజనాలను పొందుతారు. ఆకు కూరలతో జ్యూస్: బచ్చలికూర, కొత్తిమీర, పుదీనా వంటి ఆకుపచ్చటి కూరగాయలతో చేసిన జ్యూస్‌లను క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే.. థైరాయిడ్ సమస్యకు మంచి ఉపశమనం లభిస్తుంది. పచ్చటి ఆకు కూరల రసంలో వైద్యం చేసే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో పాటు దోసకాయ లేదా నిమ్మరసం కూడా తాగొచ్చు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# భారత్ మార్కెట్‌పై విదేశీ సంస్థల్లో తగ్గుతున్న ఆసక్తి




ప్రపంచ మార్కెట్‌లో తయారీ హబ్‌గా ఎన్నో ఏండ్ల నుంచి పేరుగాంచిన చైనా.. ఆ హోదాను అంత సులభంగా వదులుకుంటుందా?

కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు గొప్పగా ప్రకటించుకున్న 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి చైనా వ్యూహాత్మకంగా గండి కొడుతున్నది. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి భారత్‌కు మకాం మార్చాలనుకుంటున్న విదేశీ సంస్థలకు జిన్‌పింగ్ ప్రభుత్వం తెలివిగా చెక్ పెడుతున్నది. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో భారత్‌కు అందివస్తున్న అవకాశాలను చూసి ఊరుకుంటుందా? మోదీ సర్కారు మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను డ్రాగన్ కంట్రీ వ్యూహాత్మకంగా దెబ్బ తీస్తుండటాన్ని చూస్తే ఇప్పుడివే ప్రశ్నలు తలెత్తుతున్నాయి మరి. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు గొప్పగా ప్రకటించుకున్న 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి చైనా వ్యూహాత్మకంగా గండి కొడుతున్నది. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి భారత్‌కు మకాం మార్చాలనుకుంటున్న విదేశీ సంస్థలకు జిన్‌పింగ్ ప్రభుత్వం తెలివిగా చెక్ పెడుతున్నది. ఇన్నాళ్లూ ఐఫోన్ల తయారీకి పొరుగు దేశంపై ఆధారపడిన యాపిల్.. కొంతకాలం నుంచి భారత్‌పై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇక్కడి ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఐఫోన్ల తయారీ ఊపందుకున్నది. అయితే ఇప్పుడు ఫాక్స్‌కాన్ యూనిట్ నుంచి ఏకంగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు వెళ్లిపోతున్నారు. ఇది ఎప్పుడూ జరిగే మార్పు కంటే చాలా ఎక్కువగా ఉండటం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. వ్యూహాత్మకంగా.. ఓవైపు అమెరికాతో ట్రేడ్ వార్.. మరోవైపు భారత్‌తో సరిహద్దు సమస్యలున్న తరుణంలో చైనా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. ఈ క్రమంలోనే ఇప్పటికే అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిషేధాజ్ఞలు విధించిన జిన్‌పింగ్ ప్రభుత్వం.. అక్కడి నిపుణులు భారత్, వియత్నాం తదితర దేశాల్లో పనిచేస్తుంటే వెనక్కి పిలవాలని కూడా ఆ దేశ కంపెనీలను, రెగ్యులేటర్లకు స్పష్టం చేసింది. తద్వారా తమకు పోటీగా వచ్చే దేశాల్లో నైపుణ్యాభివృద్ధిని అడ్డుకోవాలని భావిస్తున్నది. నిజానికి అమెరికాకు చెందిన యాపిల్.. భారత్‌కు తరలిపోతే, ఆ తర్వాత చైనాలోని ఎన్నో అమెరికన్ టెక్నాలజీ కంపెనీలూ అదే దారిలో క్యూ కడుతాయి. అందుకే పరిస్థితి చేయి దాటకముందే చైనా అప్రమత్తమైందన్న అభిప్రాయాలు ఇప్పుడు అంతటా వినిపిస్తున్నాయి. అయితే ఇదిప్పుడు మేక్ ఇన్ ఇండియాకు శరాఘాతమవుతున్నది.

ఇతర రంగాల్లో... టెక్నాలజీ, ఫార్మా, రక్షణ, ఆటో తదితర రంగాల్లో భారత్ పెట్టుకున్న అభివృద్ధి ఆశల్ని చైనా చిదిమేస్తున్నది. భారత్‌కు వద్దామనుకున్న అక్కడి విదేశీ సంస్థల ప్లాన్లకు ఒక్కసారిగా చైనా వ్యూహాలు బ్రేకులు వేశాయనే చెప్పవచ్చు మరి. ఇక అమెరికాచైనా మధ్య కుదురుకుంటున్న పరిస్థితులు సైతం అక్కడి విదేశీ సంస్థల్లో భారత్‌పట్ల ఇంతకుముందున్న ఆసక్తిని తగ్గించేస్తున్నాయి.

భారత్‌కు చెక్ : 2026కల్లా భారత్‌లో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని అమెరికాకు చెందిన యాపిల్ భావిస్తున్నది. ట్రంప్ హయాంలో చైనాను నమ్ముకుంటే ఎప్పటికైనా ఏ రకంగానైనా ఇబ్బందేనని భావిస్తున్న యాపిల్.. భారత్‌ను ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నది. ఈ క్రమంలోనే తమ ప్రధాన భాగస్వామి ఫాక్స్‌కాన్‌కు చెందిన భారతీయ ప్లాంట్లలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ని వేగవంతం చేస్తున్నది. అయితే ఈ ప్లాంట్ల నుంచి ఒక్కసారిగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు, టెక్నీషియన్లను ఆ దేశం వెనక్కి పిలిచింది. దీని వెనుక జిన్‌పింగ్ సర్కారు ఆదేశాలున్నట్టు సమాచారం. భారత్‌లో ఐఫోన్ల తయారీకి చైనా ఇంజినీర్లు, ఇతర సాంకేతిక నిపుణులే కీలకం. పైగా భారత్‌లో ఉద్యోగాల్లోకి తీసుకున్న స్థానికుల్లో నైపుణ్యాల పెంపునకు అవసరమైన శిక్షణ ఇచ్చేది కూడా చైనా నిపుణులే. దీంతో ఉత్పత్తితోపాటు ఇక్కడి ఉద్యోగావకాశాలకూ బ్రేక్ పడ్డట్టు అవుతున్నది. నిజానికి రెండు నెలల క్రితం నుంచే భారత్ నుంచి చైనాకు ఎక్స్‌పర్ట్స్ తరలిపోతున్నట్టు బ్లూంబర్గ్ చెప్తున్నది. వీరిలో తైవాన్‌కు చెందినవారే పెద్ద ఎత్తున ఉండటంతో అసలుసిసలైన నైపుణ్యం వీడుతున్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తయారవుతున్న యాపిల్ ఐఫోన్లలో దాదాపు 20 శాతం భారత్‌లోనే ఉత్పత్తి. చైనాలో ఇప్పటికీ పెద్ద ఎత్తున ఐఫోన్లను తయారుచేస్తున్న ఫాక్స్‌కాన్ కంపెనీ.. గత నాలుగేండ్లుగా భారత్‌లోనూ ఉత్పత్తిని క్రమేణా పెంచుతూ పోతున్నది.




# రూ.1,000 కోట్లతో హైదరాబాద్‌లో మలబార్ యూనిట్..

ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ల సంస్థ.. హైదరాబాద్‌లో ఆభరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభించింది. రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9న ఆవిష్కరించబోతున్నామని వెల్లడిరచారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక పాలసీలను మార్చుకోలేదని.. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలను కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మలబార్ గ్రూపు చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ.. రూ.1,000 కోట్ల పెట్టుబడితో 3.45 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యి మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఈ నిధులను అంతర్గత వనరులు, పలు బ్యాంకుల వద్ద రుణం తీసుకున్నట్టు చెప్పారు. ఏటా 4.7 టన్నుల బంగారు ఆభరణాలు, 1.8 లక్షల క్యారెట్ల డైమండ్ ఆభరణాలతోపాటు 78 టన్నుల గోల్డ్ రిఫైనింగ్ సామర్థ్యం ఈ ప్లాంట్ కలిగివున్నదన్నారు. ప్రస్తుతం సంస్థకు 13 దేశాల్లో 400కి పైగా షోరూంలను నిర్వహిస్తున్నది.



# రియల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి జంకుతున్నవిదేశీ ఇన్వెస్టర్లు...


రియల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ఇన్వెస్టర్లు జంకుతున్నారు. రాజకీయ, భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్ రంగం జోలికి వెల్లడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఏడాది ఏప్రిల్‌జూన్ మధ్యకాలంలో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు ఏడాది ప్రాతిపదికన 33 శాతం తగ్గి 1.69 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు కొల్లీర్స్ తాజా నివేదికలో వెల్లడిరచింది. క్రితం ఏడాది ఇదే సమయంలో 2,533.30 మిలియన్ డాలర్లు(2.53 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టారు. కానీ, దేశీయ పెట్టుబడిదారులు అత్యధికంగా నిధులు చొప్పించారు. గడిచిన మూడు నెలల్లో 642.8 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు. రియల్ ఎస్టేట్ రంగ వృద్ధిలో దేశీయ ఇన్వెస్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, 2021లో మొత్తం పెట్టుబడుల్లో వీరి వాటా 16 శాతంగా ఉండగా, 2024 నాటికి రెండిరతలు పెరిగి 34 శాతానికి చేరుకున్నట్టు కొల్లీర్స్ ఇండియా సీఈవో బాదల్ యాగ్నిక్ తెలిపారు.




# సీఐఐ నూతన అధ్యక్షుడు రాజీవ్ మెమానీ


దేశంలో సరళమైన మూడంచెల జీఎస్టీ విధానం అమలు చేయాలని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నూతన అధ్యక్షుడు రాజీవ్ మెమానీ సూచించారు. నిత్యావసర వస్తువులకు 5%, విలాసవంతమైన వస్తువులకు 28% కనిష్ఠ, గరిష్ఠ రేటు, మిగతా వస్తువులన్నింటికీ మధ్యేమార్గంగా 1218% రేటు ఉండాలన్న అభిప్రాయం ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో నాలుగంచెల జీఎసటీ విధానం (5, 12, 18, 28 శాతం) అమలులో ఉంది. సీఐఐ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వస్తు సేవల పన్నును (జీ ఎస్ టీ) హేతుబద్ధం చేయాల్సిన అవసం ఉన్నదని నొక్కి చెప్పారు. ప్రధానంగా అల్పాదాయ వర్గాల ప్రజలు అధికంగా ఉపయోగించే వస్తువులపై పన్ను రేటు తగ్గించాలని ఆయన సూచించారు. అలాగే సిమెంట్ సహా అధిక శాతం ఉత్పత్తులపై ప్రస్తుతం 28% జీఎసటీ అమలులో ఉన్నదని, ఆ రేటును కూడా హేతుబద్ధీకరించడం వల్ల ఆర్థిక కార్యకలాపాలు జోరందుకుంటాయని అన్నారు. పెట్రోలియం, విద్యుత్, రియల్ ఎస్టేట్, ఆల్కహాల్ ఉత్పత్తులను కూడా జీ ఎస్ టీ పరిధిలోకి తెచ్చే విషయంలో జాతీయ స్థాయి ఏకాభిప్రాయ సాధన అవసరమని రాజీవ్ సూచించారు. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4 శాతం నుంచి 6.7 శాతం మధ్యలో ఉండవచ్చని భారత రాజీవ్ అంచనా వేశారు. మన దేశ వృద్ధి రేటుకు రిస్క్‌లు, బలాలు కూడా సమతూకంగా ఉన్నాయన్నారు. భౌగోళిక, రాజకీయ అస్థిరతలు వృద్ధిని క్షీణింప చేసే ప్రమాదం ఉన్నప్పటికీ వస్తు, సేవలకు దేశీయ డిమాండు బలంగా ఉండడం వృద్ధిని ఉద్దీపింప చేసే అంశమని ఆయన వివరించారు.

# హెచ్‌ఎంఏ అధ్యక్షుడిగా దేవేందర్ రెడ్డి



హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(హెచ్‌ఎంఏ) నూతన అధ్యక్షుడిగా అల్వాల దేవేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. 202526 ఆర్థిక సంవత్సరానికిగాను హెచ్‌ఎంఏ నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించింది. హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(హెచ్‌ఎంఏ) నూతన అధ్యక్షుడిగా అల్వాల దేవేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. 202526 ఆర్థిక సంవత్సరానికిగాను హెచ్‌ఎంఏ నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించింది. అలాగే శరత్ చంద్ర ఉపాధ్యక్షుడిగాను, కార్యదర్శిగా వాసు దేవన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..పలు పరిశ్రమల్లో యాజమాన్య విధానాలను మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్టు ప్రకటించారు.

# ఎంఎస్‌ఈలకు ఆర్‌బీఐ ఊరట ప్రీపేమెంట్ పెనాల్టీల రద్దు




దేశంలోని సూక్ష్మ, చిన్న వ్యాపార సంస్థల (ఎంఎసఈ)కు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) పెద్ద ఊరట ఇచ్చింది. ఈ సంస్థలు బ్యాంకులు, ఎన్‌బీఎఫసీల నుంచి చలన (ఫ్లోటింగ్) వడ్డీకి తీసుకునే రుణాల ముందస్తు చెల్లింపులపై పెనాల్టీలను రద్దు చేసింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయి. జనవరి 1 నుంచి ఎంఎసఈలు తీసుకునే కొత్త రుణాలు, పాత రుణాల రెన్యూవల్‌కు కూడా ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి ఉన్న రుణాలను ముందుగా చెల్లించాలన్నా బ్యాంకులు, ఎన్‌బీఎఫసీలు తమ ముక్కు పిండి మరీ ఈ పెనాల్టీలు వసూలు చేస్తున్నాయని ఎంఎసఈల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆర్‌బీఐ ఈ చర్య తీసుకుంది.







# జోయాలుక్కాస్ అతిపెద్ద జువెలరీ సేల్

జువెలరీ రిటైలర్ జోయాలుక్కాస్.. ది బిగ్గెస్ట్ జువెలరీ సేల్ ఆఫ్ ది ఇయర్ పేరుతో వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ నెల 13 వరకు ఈ ఆపర్లు అందుబాటులో ఉండనున్నాయి. ఇందులో భాగంగా ఎంపిక చేసిన ఆభరణాల మజూరీ చార్జీల (వీఏ)పై 50 శాతం తగ్గింపును ఆఫర్ చేస్తున్నట్లు జోయాలుక్కాస్ ప్రకటించింది. ఈ మెగా సేల్‌లో బంగారం, వజ్రాలు (కట్, అన్‌కట్), ప్లాటినం, వెండి, ప్రీషియస్ స్టోన్స్‌లోని విస్తృత శ్రేణి డిజైన్లు కస్టమర్ల కోసం అందుబాటులో ఉండనున్నాయి. అలాగే పరిమిత సమయం డిస్కౌంట్‌తో పాటు కస్టమర్లు చేసే ప్రతి కొనుగోలుపై ఉచిత జీవితకాలం నిర్వహణ, ఏడాది బీమా, 100 శాతం బైబ్యాక్ హామీ ప్రయోజనాలను కల్పిస్తున్నట్లు పేర్కొంది.

# హెల్త్‌కేర్ రంగం కోసం నియంత్రణ మండలి




ప్రైవేట్ ఆస్పత్రుల దందాలకు చెక్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం మార్కెట్ నియంత్రణ మండలి సెబీ, బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి ఐఆర్‌డీఏఐ, టెలికాం నియంత్రణ మండలి ట్రాయ్ తరహాలో... హెల్త్‌కేర్ రంగం కోసం స్వతంత్రంగా పనిచేసే ఒక రెగ్యులేటరీ సంస్థను ఏర్పాటు చేసేందుకు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ (జీఐసీ), ఐఆర్‌డీఏఐ.. ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాయని జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండీ రామస్వామి నారాయణన్ వెల్లడిరచారు. ఈ రెగ్యులేటరీ సంస్థ అమల్లోకి వస్తే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య బీమా ఉన్న పేషెంట్ల నుంచి వసూలు చేసే విచక్షణాపూరిత భారీ బిల్లులకు చెక్ పడుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎందుకంటే..? : ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరైనా ఏదైనా అనారోగ్య సమస్యతో హాస్పిటల్‌కు వెళితే, ఆస్పత్రి ఉద్యోగులు అడిగే మొదటి ప్రశ్న 'మీకు ఆరోగ్య బీమా పాలసీ ఉందా? అని.. ఉంది అంటే ఇక వారి పంట పండినట్టే. సమస్య చిన్నదైనా వారి నుంచి నగదు చెల్లింపు రోగి కంటే రెండు మూడు రెట్లు ఎక్కువ బిల్లు చేసి పంపిస్తున్నారని రామస్వామి అన్నారు. అన్ని ఆస్పత్రులు కాకపోయినా, ఎక్కువ ఆస్పత్రుల్లో జరుగుతున్న దందా ఇదే. ఈ క్లెయిమ్‌లు చెల్లించలేక బీమా కంపెనీలు కిందా మీద పడుతున్నాయి. దీంతో ఆ భారాన్ని తట్టుకునేందుకు ప్రీమియం రేట్లు పెంచేసి, ఆ మొత్తాన్ని పాలసీదారుడి నుంచే బీమా కంపెనీలు వసూలు చేస్తున్నాయి. ఇది అటు బీమా కంపెనీలకు, ఇటు పాలసీదారులకు ఇద్దరికీ భారంగానే మారుతోంది. స్వతంత్ర ప్రతిపత్తితో పనిచేసే హెల్త్‌కేర్ రెగ్యులేటరీ సంస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఈ దందాను అడ్డుకోవాలని బీమా సంస్థలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక


# మధ్యతరగతి జీవన చిత్రం
## 'సోలో బాయ్' : నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్



మధ్యతరగతి జీవితాలకు అద్దం పట్టే కథతో తెరకెక్కిన సినిమా 'సోలో బాయ్'. గతంలో మేం చేసిన 'బట్టల రామస్వామి బయోపిక్' ఓ ప్రయోగం. అది మాకు అన్ని విధాలా వర్కవుట్ అయ్యింది. నిర్మాణం విషయంలో ఆ సినిమా నుంచి నేర్చుకున్న పాఠాలను బేస్ చేసుకొని, తగు జాగ్రత్తలతో 'సోలో బాయ్' తీశాం. ప్రేక్షకులకు అన్ని రకాలుగా వినోదాన్ని పంచే సినిమా ఇది' అని నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ అన్నారు. 'బిగ్‌బాస్'ఫేం గౌతమ్‌కృష్ణ, రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి ప్రధాన పాత్రధారులుగా, నవీన్‌కుమార్ దర్శకత్వంలో సెవెల్‌హిల్స్ సతీష్ నిర్మించిన చిత్రం 'సోలో బాయ్' నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం నిర్మాత సతీష్ విలేకరులతో ముచ్చటించారు. కెరీర్ ప్రారంభంలో దర్శకత్వ శాఖలో పనిచేశాని, తర్వాత రియల్ ఎస్టేట్ వల్ల ఆర్థికంగా నిలదొక్కుకున్నానని, సినిమాపై పాషన్‌తో ఈ సినిమా తీశానని ఆయన తెలిపారు. మెగాఫోన్ పట్టుకోవడం తన లక్ష్యమనీ, త్వరలోనే దర్శకత్వం వహిస్తానని ఈ సందర్భంగా సెవెన్‌హిల్స్ సతీష్ చెప్పారు.



సమంత ఆరోగ్యంపై చాలా శ్రద్ధ తీసుకుంటుంది. తన ఫిట్‌నెస్ వీడియోలను తరచూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది. కొన్ని సందర్భాల్లో తాత్వికతను ప్రతిబింబించే కొటేషన్స్‌తో అభిమానులకు ప్రేరణనిస్తుంది. తాజా ఇంటర్వ్యూలో ఈ భామ తన జీవితాన్ని బాగా ప్రభావితం చేసిన ఓ మంచి అలవాటు గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. అనారోగ్యం బారిన పడిన తర్వాత తన జీవనశైలిలో చాలా మార్పులు చేసుకున్నానని, అన్నింటికంటే ముఖ్యంగా ఓ మూడు రోజులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల ఎప్పుడూ లేనంతగా మానసిక ప్రశాంతత లభించిందని చెప్పింది. 'ఓ సందర్భంలో మూడు రోజుల పాటు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని బలంగా నిర్ణయించుకున్నా. సెల్‌ఫోన్ స్విచాఫ్ చేసిపెట్టా. మొదట కొంత ఇబ్బందిగా అనిపించినా తర్వాత మెల్లగా అలవాటైంది. నాలో ఏదో తెలియని ప్రశాంతత మొదలైందనే భావన కలిగింది. మెదడు చురుగ్గా పనిచేసింది. నిర్ణయాల విషయంలో స్పష్టత వచ్చింది. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటే ఇంత ప్రశాంతంగా ఉండొచ్చా అని నేను ఆశ్చర్యపోయా' మొదట కొంత ఇబ్బందిగా అనిపించినా తర్వాత మెల్లగా అలవాటైంది. నాలో ఏదో తెలియని ప్రశాంతత మొదలైందనే భావన కలిగింది. మెదడు చురుగ్గా పనిచేసింది. నిర్ణయాల విషయంలో స్పష్టత వచ్చింది. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటే ఇంత ప్రశాంతంగా ఉండొచ్చా అని నేను ఆశ్చర్యపోయా' అని చెప్పుకొచ్చింది సమంత. ప్రస్తుతం ఈ భామ తెలుగులో 'మా ఇంటి బంగారం' చిత్రంలో నటిస్తున్నది.

# మూడు రోజులు సెల్‌ఫోన్‌కు దూరం



# విశ్వనాథన్ అండ్ సన్స్?


భిన్నమైన కథల్ని రాసుకొని, వాటిని విభిన్నంగా మలచడంలో దర్శకుడు వెంకీ అట్లూరి దిట్ట. తొలిప్రేమ, సార్, లక్కీభాస్కర్.. ఈ మూడు సినిమాలే అందుకు సాక్ష్యాలు. ప్రస్తుతం ఆయన తమిళ అగ్రహీరో సూర్యతో ఓ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. సితార ఎంటైర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. మమితా బైజు కథానాయిక. ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిల్మ్ సర్కిల్స్‌లో సందడి చేస్తున్నది. ఈ సినిమాకు వెంకీ అట్లూరి 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే ఆసక్తికరమైన టైటిల్ ఫిక్స్ చేశారట. ప్రస్తుతం ఈ టైటిల్ సినీ సర్కిల్స్‌ను విపరీతంగా ఆకర్షిస్తున్నది. మారుతి కారు నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని గతంలో వార్తలొచ్చాయి. అందులో నిజానిజాలు తెలియాల్సివుంది. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.

# ప్రబల శక్తుల కాలాతీత యుద్ధం

'ఐదు వేల ఏళ్ల నుంచి కోట్లాది ప్రజలు ఆరాధించే అమరమైన పురాణేతిహాస గాథ ఇది. రామాయణం ఒక వాస్తవం. మన చరిత్ర. భారతీయ ధర్మానికి, త్యాగానికి ప్రతీక ఆ శ్రీరాముడు. అపరిమిత శక్తికి, ప్రతీకారేచ్ఛకు ప్రతినిధి రాక్షస రావణుడు. ఈ రెండు అత్యంతం ప్రబల శక్తుల కాలాతీత యుద్ధానికి వేదికగా, వెండితెర అపురూప దృశ్యకావ్యంలా రామాయణగాథను మీ ముందుకు తెస్తున్నాం' అంటూ 'రామాయణ: ది ఇంట్రడక్షన్' పేరుతో ఇతిహాసగాథ రామాయణంను వెండితెర దృశ్యమానం చేస్తూ నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'రామాయణ' చిత్రంలో రాముడిగా రణబీర్‌కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్నారు. రావణ పాత్రధారిగా యష్ కనిపించనున్నారు. ఈ సినిమా మొదటిభాగం 2026 దీపావళికి, ద్వితీయ భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం హైదరాబాద్‌తో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో గ్లింప్స్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఐమాక్స్ ఫార్మాట్‌తో తెరకెక్కిన 'రామాయణ' గ్లింప్స్ ఆద్యంతం అధునాతన గ్రాఫిక్స్ హంగులతో అలరించింది. ఆస్కార్ విజేతలు హాన్స్ జిమ్మర్, ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు. మన సంస్కృతికి ఆత్మ వంటి రామాయణాన్ని అత్యంత శ్రేష్టతతో తెరకెక్కిస్తున్నామని దర్శకుడు నితేశ్ తివారి తెలిపారు.



# రైతు దంపతులకు సోను బహుమతి



తాజాగా, ఓ రైతు కష్టం చూసి సోనూసూద్ చలించిపోయారు. ఆయనకు సాయం చేయడానికి ముందుకు వచ్చారు. కరోనా, లక్డౌన్ సమయంలో వలస కార్మికులకు, కష్టాల్లో ఉన్నవారికి నటుడు సోనూసూద్ అందించిన సేవల గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఇప్పటికి కష్టం అని ఆయన తలుపు ఆపన్న హస్తం అందిస్తారు సోను. తాజాగా, ఓ రైతు కష్టం చూసి సోనూసూద్ చలించిపోయారు. ఆయనకు సాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఆ రైతుకు అదిరిపోయే గిఫ్ట్ ఇవ్వనున్నారు. మహారాష్ట్ర, లాతూర్ జిల్లా, హదోల్తి గ్రామానికి చెందిన 76 ఏళ్ల అంబదాస్ పవార్ అనే రైతుకు పొలం ఉంది. ఆయనకు పొలం ఉన్నా.. ఖర్చు పెట్టి దాన్ని దున్నించేంత డబ్బు లేదు. అందుకే భార్యా, భర్తలు కలిసి నాగలి లాంటి పరికరాన్ని తయారు చేసుకున్నారు. దాన్ని పొలానికి తీసుకెళ్లారు. భార్య నాగలి మేడితోక పట్టుకుంది. ఆ వృద్ధ రైతు నాగలి కోలను మెడకు వేసుకుని లాగాడు. ఇలా ఇద్దరూ ఆ పొలం మొత్తం దున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, నటుడు సోనూసూద్ దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఆ వృద్ధ దంపతుల కష్టం చూసి ఆయన చలించిపోయారు. వారికి సాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో .. 'మన రైతు సోదరుడికి ట్రాక్టర్ నడపటం రాదు. అందుకే ఎద్దులు గిఫ్ట్‌గా ఇస్తాను' అని అన్నారు. సోనూసూద్ తమకు ఎద్దులు గిఫ్ట్ ఇవ్వబోతున్నాడని తెలిసి ఆ వృద్ధ దంపతులు ఎంతో ఆనందిస్తున్నారు. సోను చేస్తున్న సేవలకు అభిమానులు, నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కోలను మెడకు వేసుకుని లాగాడు. ఇలా ఇద్దరూ ఆ పొలం మొత్తం దున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, నటుడు సోనూసూద్ దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఆ వృద్ధ దంపతుల కష్టం చూసి ఆయన చలించిపోయారు. వారికి సాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.





# ఛాలెంజ్‌గా తీసుకొని మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా!

'గతంలో ఎస్వీసీ సంస్థ నిర్మించిన 'జాను' సినిమాలో నటించాను. 'తమ్ముడు' కోసం ఆ సంస్థ నుంచి మళ్లీ కాల్ రాగానే మరో ఆలోచన చేయకుండా వచ్చి ఆడిషన్ ఇచ్చాను. లుక్‌టెస్ట్‌లో ఓకే అయ్యాను. డైరెక్టర్ శ్రీరామ్‌వేణు ఈ సినిమా గురించి చెబుతూ 'అడవుల్లో షూటింగ్ చేయాల్సివుంటుంది.. అభ్యంతరం అయితే చెప్పండి?' అనడిగారు. నేను ఛాలెంజ్‌గా తీసుకొని చేస్తానని చెప్పాను. అలా ఈ ప్రాజెక్ట్‌లోకి ఎంటరయ్యాను.' అని కథానాయిక హర్ష బొల్లమ్మ తెలిపారు. నితిన్ కథానాయకుడిగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన ప్రస్టేజియస్ మాస్ ఎంటైర్టైనర్ 'తమ్ముడు' నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర కథానాయికల్లో ఒకరైన వర్ష బొల్లమ్మ గురువారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు. 'ఇందులో నా పాత్ర పేరు చిత్ర. నితిన్ క్యారెక్టర్ పేరు జై. హీరోకు డ్రైవింగ్ ఫోర్స్‌లా నా పాత్ర ఉంటుంది. జైకు అన్‌కండిషనల్‌గా సపోర్ట్ చేస్తుంది చిత్ర. మా మధ్య రిలేషన్ చాలా బావుంటుంది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసేసే కేరక్టర్ చిత్రది. ఈ సినిమాకోసం మార్షల్ ఆర్ట్స్ కూడా నేర్చుకున్నా. 'బిగిల్' మూవీ తర్వాత ఫిజికల్‌గా నేను శ్రమించిన సినిమా ఇదే. లయ ఇందులో కీరోల్ చేశారు. ఆమెతో కలిసి పని చేయడం గొప్ప ఎక్స్‌పీరియన్స్.' అని చెప్పారు వర్ష బొల్లమ్మ. దట్టమైన మారేడుమిల్లి అడవిలో షూటింగ్ చేశామని, వర్షాకాలం కావడంతో పాములు, తేళ్లూ కూడా కనిపించేవని, రాత్రిపూట కాగడాలు పట్టుకొని తిరగాల్సొచ్చేదని, అందరం ప్రాణం పెట్టి ఈ సినిమాకు పనిచేశామని వర్ష తెలిపారు. 'నితిన్ చాలా కామెడీగా ఉండే ఫన్ పర్సన్. ఆయనతో పనిచేయడం గొప్ప ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉంటాయి. ఇదో విజువల్ ట్రీట్. థియేటర్లోనే చూడాల్సిన సినిమా ఇది. ప్రస్తుతం 'కానిస్టేబుల్ కనకం' అనే వెబ్ సిరీస్‌తో పాటు ఇంకా పేరు నిర్ణయించని సిరీస్‌లోకూడా నటిస్తున్నా. అలాగే రెండు సినిమాలు కూడా కన్ఫర్మ్ అయ్యాయి. వాటి డీటెయిల్స్ త్వరలో చెబుతా. సైకో కిల్లర్‌గా కనిపించాలనేది నా కోరిక. అలాంటి అవకాశం వస్తే వదులుకోను.' అని చెప్పుకొచ్చారు వర్ష బొల్లమ్మ.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# మాడిసన్ కీస్ ఇంటిబాట

వింబుల్డన్ ఆరంభంనుంచి రోజుకో సీడెడ్‌కు చుక్కెదురవుతోంది. ఐదో రోజు..ఆరో సీడ్ మాడిసన్ కీస్ ఇంటిబాట పట్టింది. ఆమెతో పాటు నాలుగు గ్రాండ్‌స్లామ్‌ల చాంపియన్ నవోమి ఒసాకాకు కూడా మూడో రౌండ్‌లో పరాజయం ఎదురైంది. అలాగే పురుషుల నాలుగో సీడ్ జాక్ డ్రేపర్‌కూ ఓటమి తప్పలేదు. రెండో సీడ్ అల్కారజ్, ఐదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ నాలుగో రౌండ్‌లో ప్రవేశించారు. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ మూడో రౌండ్‌లో లారా సీగ్మండ్ 63, 63తో ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత కీస్‌కు షాకిచ్చింది. మరో మ్యాచ్‌లో పల్యుచెన్కోవా 36, 64, 64తో ఒసాకాను చిత్తు చేసి నాలుగో రౌండ్‌కు చేరింది. 13వ సీడ్ అనిసిమోవా 63, 57, 63తో దల్మా గాఫీపై మూడో రౌండ్‌లో నెగ్గింది. పురుషుల సింగిల్స్ మూడో రౌండ్‌లో డిఫెండిరగ్ చాంపియన్ అల్కారజ్ 61, 36, 63, 64తో స్ట్రఫ్‌పై, 5వ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ 64, 63, 67 (7), 61తో 26వ సీడ్ దవిడోవిచ్‌పై, 14వ సీడ్ రుబ్లేవ్ 75, 62, 63తో మన్నానోపై గెలుపొందారు. ఇక గురువారం అర్ధరాత్రి జరిగిన రెండో రౌండ్‌లో టైటిల్ ఫేవరెట్ సినర్ 61, 61, 63తో ఉకిక్‌ని వరుస సెట్లలో ఓడిరచాడు. మరో మ్యాచ్‌లో వెటరన్ మారిన్ సిలిచ్ 64, 63, 16, 64తో నాలుగో సీడ్ డ్రేపర్‌ను తిరుగుముఖం పట్టించాడు. 10వ సీడ్ బెన్ షెల్టన్ 62, 75, 64తో హిజికటాపై నెగ్గి మూడో రౌండ్‌కు చేరాడు. మూడో రౌండ్‌లో భాంబ్రీ జోడీ: యుకీ భాంబ్రీ/జియాంగ్ జిన్‌యు (చైనా) ద్వయం మిక్స్‌డ్ డబుల్స్ మూడో రౌండ్‌కు చేరింది. రెండో రౌండ్‌లో భాంబ్రీ/జియాంగ్ జంట 63, 16, 76 (6)తో నికోల్/క్రిస్టియన్ అమెరికా జోడీపై నెగ్గి ముందంజ వేసింది.

# ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టు

స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో వెస్టిండీస్ నిలకడగా ఆడుతున్నది. రెండో రోజు 44 ఓవర్లకు ఆ జట్టు 169/4 పరుగులు చేసింది. బ్రాండన్ కింగ్ (75 బ్యాటింగ్) అర్ధ శతకంతో ఆదుకోగా క్యాంప్‌బెల్ (40) రాణించాడు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 286 పరుగులకు ఆలౌట్ అయింది. విండీస్ పేసర్ల ధాటికి ఆసీస్ టాపార్డర్ విఫలమవగా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ (63), బ్యూ వెబ్‌స్టర్ (60) కంగారూలను ఆదుకున్నారు. వెస్టిండీస్



బౌలర్లలో అల్జారీ జోసెఫ్ (4/61) నాలుగు వికెట్లు తీయగా సీల్స్ (2/45)కు రెండు వికెట్లు దక్కాయి.

# ఇంగ్లండ్ పోరాడినా..భారత్‌దే ఆధిక్యం

ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టును టీమిండియా శాసించే దిశగా సాగుతోంది. ప్రస్తుతం గిల్ సేన 244 పరుగుల స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. శనివారం ఆటలో వేగంగా ఆడి భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందుంచితే మ్యాచ్ ఫలితాన్ని ఆశించవచ్చు. అయితే మూడో రోజు శుక్రవారం రెండు సెషన్లపాటు ఇంగ్లండ్ జట్టే ఆధిపత్యం చూపింది. ఓ దశలో 84/5తో ఇబ్బందుల్లో పడిన ఇంగ్లండ్‌ను జేమీ స్మిత్ (184 నాటౌట్), హ్యారీ బ్రూక్ (158) అసాధారణ ఇన్నింగ్స్‌తో గట్టెక్కించే ప్రయత్నం చేశారు. ఆరో వికెట్‌కు ఈ జోడీ 303 పరుగులను జత చేయడం విశేషం. అయితే చివరి సెషన్‌లో పేసర్లు సిరాజ్ (6/70), ఆకాశ్ (4/88) దెబ్బతీయడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 89.3 ఓవర్లలో 407 పరుగులకు ఆలౌటైంది. అనంతరం 180 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ ఆట ముగిసే సమయానికి 13 ఓవర్లలో వికెట్ నష్టానికి 64 పరుగులతో ఆడుతోంది. జైస్వాల్ (28) వేగంగా ఆడగా, క్రీజులో రాహుల్ (28 బ్యాటింగ్), కరుణ్ (7 బ్యాటింగ్) ఉన్నారు.

స్మిత్ మెరుపు శతకం : 77/3 ఓవర్‌నైట్ స్కోరుతో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ ఆరంభంలోనే మరో రెండు వికెట్లు కోల్పోయింది. పేసర్ సిరాజ్ వరుస బంతుల్లో రూట్ (22), కెప్టెన్ స్టోక్స్ (0)లను అవుట్ చేయడంతో ఆతిథ్య జట్టు 84/5 స్కోరుతో దయనీయ స్థితిలో నిలిచింది. కానీ జేమీ స్మిత్ ఎదురుదాడిని భారత బౌలర్లు ఊహించలేదు. వన్డే తరహాలో అతడు బ్యాట్ రaఝళిపించడంతో పరుగుల వరద పారింది. అయితే పేసర్ ప్రసిద్ధ్ షార్ట్ పిచ్ బంతులతో ఇబ్బందిపెట్టాలని చూశాడు. కానీ స్మిత్ ధాటికి అతడి వ్యూహం పనిచేయలేదు. పైగా అతడి ఓవర్‌లోనే 4,6,4,4,4తో 23 పరుగులు రాబట్టాడు. అటు స్పిన్నర్లు జడేజా, సుందర్‌లను సైతం స్మిత్ వదలకుండా బౌండరీలతో జోరును చూపాడు. ఈ బాదుడుకు లంచ్ బ్రేక్‌కు కాస్త ముందుగానే 80 బంతుల్లోనే కెరీర్‌లో రెండో శతకం కూడా పూర్తి చేశాడు. అటు చక్కటి సహకారం అందించిన బ్రూక్ 91 పరుగులు సాధించగా, తొలి సెషన్‌లో



ఇంగ్లండ్ 27 ఓవర్లలో ఏకంగా 172 పరుగులు రాబట్టింది.

వికెట్ లేకుండానే..: రెండో సెషన్‌లోనూ స్మిత్‌బ్రూక్ జోడీని విడదీసేందుకు భారత బౌలర్లు చెమటోడ్చినా ఫలితం లేకపోయింది. ఇక తొలి టెస్టులో 99 పరుగుల వద్ద వెనుదిరిగిన హ్యారీ బ్రూక్ ఈసారి ఎలాంటి పొరపాటూ చేయలేదు. తన తొమ్మిదో శతకాన్ని పూర్తి చేశాడు. మరోవైపు నితీశ్ ఓవర్‌లో స్మిత్ క్లిష్టమైన క్యాచ్‌ను పంత్ డైవ్ చేసి పట్టాలనుకున్నా బంతి అందలేదు. ఈ సెషన్‌లో భారత్‌కు దక్కిన అవకాశం ఇదొక్కటే. ఇద్దరూ చెత్త బంతుల కోసం ఓపిగ్గా ఎదురుచూసి బౌండరీలు రాబట్టారు. చివరకు 355/5 స్కోరుతో ఇంగ్లండ్ టీ బ్రేక్‌కు వెళ్లగా.. అప్పటికి స్మిత్‌బ్రూక్ జోడీ ఆరో వికెట్‌కు అజేయంగా 271 పరుగులు అందించింది. మొత్తంగా ఈ సెషన్‌లో జట్టు 28 ఓవర్లలో 106 పరుగులు సాధించింది.

కొత్త బంతితో..: వికెట్ల కోసం ఎదురుచూస్తున్న భారత్‌కు చివరి సెషన్ అవకాశం కల్పించింది. కొత్త బంతితో పేసర్లు ఆకాశ్, సిరాజ్ చెలరేగడంతో ఎదురుచూపులు ఫలించాయి. ముందుగా బ్రూక్‌ను ఆకాశ్ బౌల్డ్ చేశాడు. దీంతో ఆరో వికెట్‌కు 303 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే వోక్స్ (5)ను ఆకాశ్.. కార్స్ (0)ను సిరాజ్ వరుస ఓవర్లలో అవుట్ చేశారు. ఓవైపు స్మిత్ క్రీజులో నిలిచినా మరో ఎండ్‌లో మిగిలిన ఇద్దరినీ సిరాజ్ అవుట్ చేసి 6 వికెట్లతో అదుర్స్ అనిపించాడు.

గిల్ తలకుబలంగా.. : మూడో రోజు తొలి సెషన్‌లో కెప్టెన్ గిల్ తలకు బంతి బలంగా తాకడం ఆందోళన కలిగించింది. జడేజా ఓవర్‌లో హ్యారీ బ్రూక్ ఆడిన బంతి తొలి స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న గిల్ వైపు వెళ్లింది. దీన్ని అందుకోవడంలో తను కాస్త ఆలస్యంగా స్పందించగా ఆ బంతి అతడి తలకు తాకి పైకి లేచింది. వెంటనే నొప్పితో విలవిల్లాడిన గిల్‌ను ముందుగా కీపర్ పంత్ వచ్చి పరిశీలించాడు. ఆ తర్వాత ఫిజియో వచ్చి చికిత్స అందించడంతో గిల్ తిరిగి ఫీల్డింగ్ కొనసాగించడం ఊరటనిచ్చింది. 148 ఏళ్ల టెస్టు చరిత్రలోనే అత్యంత చెత్త బౌలింగ్ (618 బంతుల్లో 5.14 ఎకానమీ)ను నమోదు చేసిన పేసర్ ప్రసిద్ధ్. భారత్ తరఫున వేగంగా (40 ఇన్నింగ్స్) 2 వేల టెస్టు పరుగులు సాధించి ద్రవిడ్, సెహ్వాగ్‌ల సరసన చేరిన జైస్వాల్. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఆరుగురు డకౌట్లు కావడం ఇదే తొలిసారి.

టెస్టుల్లో 300ం భాగస్వామ్యం నమోదైనా తక్కువ స్కోరు (407)కే ఆలౌటైన జట్టుగా ఇంగ్లండ్

బెన్ స్టోక్స్ ఆడిన 113 టెస్టుల్లో తొలి బంతికే వెనుదిరగడం ఇదే తొలిసారి. సిరాజ్ ఈ వికెట్ తీశాడు. టెస్టుల్లో వంద పరుగుల్లోపే ఐదు వికెట్లు కోల్పోయినా ఓ జట్టు (ఇంగ్లండ్) ఆరో వికెట్‌కు 300ం పరుగులు (ఇంగ్లండ్) జత చేర్చడం ఇది మూడోసారి మాత్రమే. తొలి సెషన్‌లోనే శతకం చేసిన ఇంగ్లండ్ బ్యాటర్‌గా జేమీ స్మిత్. అలాగే భారత్‌ఇంగ్లండ్ మధ్య జరిగిన టెస్టుల్లో ఫాస్టెస్ట్ (80 బంతుల్లో) శతకం బాదిన బ్యాటర్‌గానూ నిలిచాడు. ఈక్రమంలో తను కపిల్ దేవ్ (86 బంతుల్లో)ను అధిగమించాడు. ఇక టెస్టుల్లో అత్యధిక స్కోరు (184 నాటౌట్) సాధించిన ఇంగ్లండ్ కీపర్‌గా స్టివార్ట్ (173)ను అధిగమించాడు. అలాగే ఈ జట్టు తరఫున ఏడు అంతకంటే దిగువ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎక్కువ పరుగులు సాధించిన బ్యాటర్‌గా రంజిత్ సింగ్ (1897లో 175 పరుగులు) రికార్డును బ్రేక్ చేశాడు.

# భారీ ఆధిక్యం దిశగా.. భారత్ లీడ్ 244

ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 407 ఆలౌట్

ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భారత్ భారీ ఆధిక్యం దిశగా సాగుతున్నది. ఆట మూడో రోజు ఇంగ్లండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులకు ఆలౌట్ చేసిన గిల్ సేన.. 180 పరుగుల భారీ ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్‌ఇండియా.. ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టపోయి 64 రన్స్ చేయడంతో గిల్ సేన ఆధిక్యం 244కు చేరింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ యువ బ్యాటర్లు జెమీ స్మిత్ (207 బంతుల్లో 184 నాటౌట్, 21 ఫోర్లు, 4 సిక్సర్లు), హ్యారీ బ్రూక్ (234 బంతుల్లో 158, 17 ఫోర్లు, 1 సిక్స్) రికార్డుస్థాయిలో త్రిశతక భాగస్వామ్యంతో వీరవిహారం చేసి ఆ జట్టును ఆదుకున్నారు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ (6/70) ఆరు వికెట్లతో విజృంభించగా ఆకాశ్ దీప్ (4/88) నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ (28) త్వరగానే నిష్క్రమించినా రాహుల్ (28 నాటౌట్), కరుణ్ (7 నాటౌట్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. నాలుగో రోజు భారత బ్యాటర్లు.. స్టోక్స్ సేన ఎదుట ఏ మేరకు లక్ష్యాన్ని నిర్దేశిస్తారనేదానిపై మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది. స్మిత్, బ్రూక్..

'బజ్‌బాల్' దూకుడు : 84/5.. మూడో రోజు ఉదయం ఆట ఆరంభమయ్యాక ఈ స్థితిలో ఉన్న ఇంగ్లండ్.. రెండు సెషన్ల పూర్తి ఆట ముగిసేసరికి 385/5కి చేరిందంటే అది అద్భుతమే! జీవం లేని బర్మింగ్‌హామ్ పిచ్‌పై యువ బ్యాటర్లు స్మిత్, బ్రూక్ ద్వయం భారత బౌలర్ల సహనానికి పరీక్షపెడుతూ ఏకంగా త్రిశతక భాగస్వామ్యంతో అదరగొట్టింది. మూడో రోజు సిరాజ్ వేసిన రెండో ఓవర్లోనే ఇంగ్లండ్.. వరుస బంతుల్లో రూట్ (22), స్టోక్స్ (0) వికెట్లను కోల్పోయినా ఆ జట్టు దూకుడు ఏమాత్రం తగ్గలేదు. కీలక బ్యాటర్లను ఔట్ చేసిన ఆనందం గిల్ సేనకు ఎంతోసేపు మిగల్లేదు. ఆరో స్థానంలో వచ్చిన స్మిత్.. బ్రూక్‌తో కలిసి భారత బౌలర్లను ఆటాడుకున్నాడు. అతడు టీ20



తరహాలో చెలరేగిపోవడంతో తొలి సెషన్‌లో ఇంగ్లండ్.. 27 ఓవర్లలోనే ఏకంగా 6.37 రన్‌రేట్‌తో 172 రన్స్ సాధించిందంటే ఆ జట్టు దూకుడు ఏ విధంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీగా మలిచిన స్మిత్.. 'బజ్‌బాల్' ఆట తీరుతో ఓవర్‌కు ఓ బౌండరీకి తగ్గకుండా భారత బౌలర్లను శిక్షించాడు.

బ్రూక్ కాస్త నెమ్మదించినా బాదే బాధ్యతను భుజానికెత్తుకున్న స్మిత్.. ప్రసిద్ధ్ వేసిన 32వ ఓవర్లో 4, 6, 4, 4, 4 తో 23 పరుగులు పిండుకున్నాడు. 43 బంతుల్లోనే అర్ధ శతకాన్ని పూర్తిచేసిన అతడు.. ఆ తర్వాత శతకానికి చేరడానికి తీసుకున్నది 37 బంతులే. ఈ జోడీని విడదీయడానికి గిల్.. పదే పదే బౌలర్లను మార్చినా ఫలితం శూన్యం. జడ్డూ బౌలింగ్‌లో రెండు బౌండరీలతో 80 బంతుల్లోనే స్మిత్ టెస్టుల్లో రెండో శతకాన్ని నమోదుచేశాడు. మరో ఎండ్‌లో బ్రూక్ సైతం.. హాఫ్ సెంచరీ తర్వాత తన సహజ శైలికి మారడంతో భారత బౌలర్లకు నిరాశ తప్పలేదు.

జోరు తగ్గినా.. : లంచ్ తర్వాత ప్రసిద్ధ్ వేసిన 51వ ఓవర్లో చివరి బంతిని బౌండరీకి తరలించిన బ్రూక్.. లీడ్స్‌లో తృటిలో చేజారిన శతకాన్ని బర్మింగ్‌హామ్‌లో సాధించాడు. టెస్టుల్లో అతడికి ఇది 9వ సెంచరీ. అయితే తొలి సెషన్‌లో వీరవిహారం చేసిన ఈ జోడీ.. రెండో సెషన్‌లో కాస్త నెమ్మదించినా పరుగుల వేటను మాత్రం ఆపలేదు. సిరాజ్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన స్మిత్.. 150 పరుగుల మార్కును అందుకున్నాడు.

కొరత తీర్చిన కొత్త బంతి : క్రీజులో పాతుకుపోయి అప్పటికే 300ం భాగస్వామ్యం నమోదుచేసిన బ్రూక్‌స్మిత్ జోడీ ద్విశతకాల దిశగా సాగుతున్న వేళ 81వ ఓవర్లో తీసుకున్న కొత్త బంతి భారత్‌కు ఊరటనిచ్చింది. 83వ ఓవర్లో ఆకాశ్.. బ్రూక్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో 303 పరుగుల రికార్డు భాగస్వామ్యానికి తెరపడిరది. వోక్స్ (5) సైతం ఆకాశ్ బౌలింగ్‌లో స్లిప్స్‌లో కరుణ్ చేతికి చిక్కాడు. సిరాజ్ లోయరార్డర్ పని పట్టాడు. కార్స్ (0)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్న ఈ హైదరాబాదీ పేసర్.. టంగ్‌నూ పెవిలియన్‌కు పంపి ఐదు వికెట్ల ఘనతను సాధించాడు. బషీర్‌నూ క్లీన్‌బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆ జట్టు చివరి ఐదు వికెట్లను 7.2 ఓవర్లలో 20 పరుగుల వ్యవధిలో కోల్పోయింది.

# బంగ్లాదేశ్‌లో భారత క్రికెట్ జట్టు పర్యటన రద్దు

బంగ్లాదేశ్‌లో భారత క్రికెట్ జట్టు పర్యటన రద్దు కానుంది. ఆ దేశంలో ఏడాది కాలంగా కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో టీమిండియా పర్యటన దాదాపు లేనట్టేనని బీసీసీఐ అధికారి ఒకరు శుక్రవారం వెల్లడిరచారు. ఆగస్టు 17 నుంచి 31 వరకు జరగాల్సిన ఈ పర్యటనలో భారత్‌బంగ్లాదేశ్ మూడు టీ20లు, మూడు వన్డేలలో తలపడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్‌లో ఆడే మ్యాచ్‌ల ద్వారా లభించే పాయింట్లు వన్డే ప్రపంచ కప్‌నకు అర్హత సాధించేందుకు కీలకం కావడంతో భారత పర్యటన పూర్తిగా రద్దు కావడంలేదు. వచ్చే ఏడాది ఆ టూర్ జరిగే అవకాశముందని ఆయన వివరించారు.





# గ్రాండ్ చెస్ టూర్ ర్యాపిడ్ విభాగంలో గుకేష్ హవా

గ్రాండ్ చెస్ టూర్ ర్యాపిడ్ విభాగంలో గుకేష్ హవా కొనసాగుతోంది. శుక్ర వారం జరిగిన 7, 8 రౌండ్లను గుకేష్ డ్రా చేసుకొని 12 పాయింట్లతో టాప్‌లో కొన సాగుతున్నాడు. జీఎంలు అనీష్ గిరి (నెదర్లాండ్స్)తో ఆడి న ఏడో రౌండ్‌ను, సరిక్ ఇవాన్ (క్రొయేషియా)తో జరిగిన ఎనిమిదో రౌండ్‌ను గుకేష్ డ్రా చేసుకున్నాడు.

# జావెలిన్ విప్లవానికి నాంది..

బెంగళూరు తన పేరిట శనివారం ఇక్కడ జరుగనున్న క్లాసిక్ ఈవెంట్ దేశంలో జావెలిన్ త్రో విప్లవానికి నాంది పలకగలదన్న ఆశాభావాన్ని నీరజ్ వ్యక్తంచేశాడు. ఇక్కడి కంఠీరవ స్టేడియంలో ఈ పోటీ జరగనుంది. భవిష్యత్ భారత జావెలిన్ త్రోయర్లలో ఈ టోర్నీ స్ఫూర్తి నింపుతుందని నమ్ముతున్నాడు. నీరజ్‌తోపాటు మరో ఇద్దరు ఒలింపిక్ పతక విజేతలు థామస్ రోలెర్, జూలియస్ ఎగో పోటీ బరిలో దిగుతున్నారు. భారత్ నుంచి చోప్రాతోపాటు రోహిత్ యాదవ్, సాహిల్ సిల్వాల్, జస్వీర్ సింగ్ తలపడుతున్నారు. మొత్తం 12 మంది త్రోయర్లు ఈ ఈవెంట్ బరిలో నిలిచారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in